నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 22, అక్టోబర్ 2024 | 16 పేజీలు




## ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



8లో.. జిల్లా కలెక్టర్ హనుమంతుకే.జెండగే

2లో..



# పీసీబీలో అవినీతి కంపు




- కోకలు చాచుతున్న కాలుష్యం
- ప్రజారోగ్యానికి తూట్లు
- ఆ గూడెం పొలిమేరలు దాటితేనే పిల్లనిస్తాం
- వలసలే దిక్కు అంటున్న సమీప ప్రజానీకం
- న్యాయస్థానాలు మొట్టికాయలు వేసిన తీరు మార్చుకోని పొల్యూషన్ శాఖ
- ప్రత్యేక ఆందోళనకు సిద్ధమవుతున్న అఖిలపక్షాలు

భువనగిరి, ప్రభాతవార్త :

ప్రజల జీవితాలను పీల్చిపిప్పి చేస్తున్న పొల్యూషన్‌ను నియంత్రణ చేయాల్సిన పీసీబీ శాఖనే అవినీతి కంపు కొడుతుంది. నిత్యం ప్రాణగండంగా మారిన ఫార్మా కంపెనీలపై ఉక్కుపాదం మోపాల్సిన కాలుష్య నియంత్రణ మండలి అందిన కాడికి ముడుపులు అందుకుంటూ నిబంధనలను విస్మరిస్తున్నా కెమికల్ అక్రమార్కులతోనే చేతులు కలుపుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దశాబ్ధ కాలంగా కెమికల్ రసాయనాలను విచ్చలవిడిగా భూగర్భంలోకి వదిలిపెడుతుండడంతో జలాశయాలన్నీ కలుషితంగా మారి అన్నమో రామచంద్ర అని రోడ్డెక్కి అన్నదాతలు బోరున విలపిస్తున్న కనికరం చూపే నాధుడే కరువయ్యారు. ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పోచంపల్లి, చౌటుప్పల్, బీబీ నగర్, బొమ్మలరామారం మండలాలపరిధిలోని కొన్ని ఫార్మా కంపెనీల నిర్వహకులు చట్టంలోని లొసుగులను చుట్టాలుగా మార్చుకుని అధికారుల కన్నుసన్నల్లోనే వ్యర్థ పదార్థాలను ఆరుబయటనే వదిలి పెడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.





# పోలీస్ త్యాగాలు మరువలేనివి

### ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం

ప్రభాతవార్త, సూర్యాపేట : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం, పోలీస్ ఫ్లాగ్ డే అక్టోబర్ 21 పురస్కరించుకొని సోమవారం సూర్యాపేట జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు పోలీసు అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నంద్‌లాల్ పవార్ జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మానాయక్, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్‌రెడ్డి, పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు, డిఎస్పీలు, జిల్లా సిఐలు, ఆర్ఐలు ఎస్సైలు, అర్ఎస్ఐలు, పొరులు, పోలీసు సిబ్బంది పాల్గొని గౌరవ వందనం చేసి పోలీసు అమరవవీరులకు నివాళులు ఘటించారు. పోలీస్ పరేడ్ కమాండర్‌గా ఆర్ఐ నరసింహ వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ఎఆర్ అధనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి వాక్యతగా వ్యవహరించారు.

2లో..

### సాధారణ ఓటరు జాబితా
# ప్రత్యేక సవరణ

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త: సోమవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఆర్డివోలు తదితరులతో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ-2025 ముందస్తు కార్యక్రమాలు, అనంతరం చేపట్టే కార్యక్రమాలు, ఓటరు అవగాహన కార్యక్రమాలపై హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ...




9లో..

- 2025 అవగాహన కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి
- వరంగల్ - ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు,
- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

### సమాజాన్ని శాంతియుతంగా ఉంచడంలో
## పోలీసుల పాత్ర మరువలేనిది



2లో..

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త సోమవారం నల్గొండ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లాగ్ డే) దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం, సమాజ సేవ కోసం అమరులైన ప్రతి పోలీసు కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు.

# పీసీబీలో అవినీతి కంపు





మొదటి పేజీ తరువాయి

ఫార్మా కంపెనీల ఆగడాలకు కళ్లెం వేయాల్సిన పీసీబీ ప్రభుత్వ సంస్థనా ..? లేక శృతిమించిన అవినీతి అధికారుల జేబు సంస్థనా ..? తెలువని వాతావరణం యాదాద్రి జిల్లాలో నెలకొంది. కాసులకు కక్కుర్తి పడుతున్న కాలుష్యం నియంత్రణ శాఖలోని కొంతమంది అధికారులు కంపెనీలకు అనుకూలంగా నివేదికలు ఇస్తూ రాష్ట్ర ఉన్నతాధికారులు తప్పుదారి పట్టిస్తున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. పోచంపల్లి మండలంలోని దోదిగూడెం, అంతమ్మగూడెం గ్రామాల్లో కెమికల్ ఫ్యాక్టరీల మాఫియా ఆగడాలకు రోజు రోజుకు పెచ్చుమీరుతుండడంతో పాటు విషతూల్యమైన వ్యర్థ పదార్థాలను నిర్జీవ ప్రదేశాలలో వదిలేస్తుండడంతో కనీసం మూగజీవాలు గడ్డి మేసి బతికి బట్టకట్టలేని దుస్థితి దాపురించింది. ఈ విషయంపై దోదిగూడెం, అంతమ్మగూడెం గ్రామాల సామాజిక కార్యకర్తలు అవినీతి కంపులో కూరుకుపోయిన కాలుష్య నియంత్రణ మండలిలోని అధికారులపై కొరడా జులిపించాలని ఫిర్యాదులు చేసినా విచారణ జరపాల్సిన అదికారులు లోపాయికారికంగా కెమికల్ నిర్వహకుల అక్రమార్కులతో దొడ్డిదారిన చేతులు కలిపి మామూళ్ళు దండుకుంటున్నారే తప్ప తమ గోస తీర్చే నాథుడే కరువయ్యారని సమీపంలోని పల్లె ప్రజానీకం దుమ్మెత్తి పోస్తున్నారు. సదరు గ్రామాల్లోని యువకులకు పిల్లను ఇవ్వాలంటే గూడెంల పొలిమేరలు దాటితే తప్ప పిల్లనిచ్చే ప్రసక్తే లేదంటూ నిర్మోహమాటంగా తేల్చి చెప్పుతున్న సంఘటనలు సైతం లేకపోవడంతో వలసలే దిక్కు అంటూ రాజధానికి పయనమవుతున్నారు. ఇటీవల యాదాద్రి జిల్లా పరిధిలోని కెమికల్ ఫ్యాక్టరీలోని స్థానిక ప్రజాప్రతినిదులు, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలిలో బోర్డుకు లిఖితపూర్వకంగా విన్నపాలు చేసుకున్నా స్థానిక అధికార యంత్రాంగంలో మాత్రం ఎటువంటి చలనం కలగడం లేదు. ఇటీవల సాక్షాత్తు రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి పొల్యూషన్ కొరల్లో విలవిలలాడుతున్న ప్రజలకు బాసటగా నిలవాలని స్పష్టమైన ఆదేశాలను జారీ చేసిన ఆవేమి తమకు పట్టవన్న చందనంగా వ్యవరిస్తుండడంతో సభా హక్కుల ఉల్లంఘటన నోటీసులు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరికలు జారీ చేయాల్సిన పరిస్థితి దాపురించిందంటే కాలుష్య నియంత్రణ మండలిలో పనిచేసే కొంతమంది అధికారులు ఏ మేరకు అవినీతి ఊబిలో ఊరుకుపోయి ముడుపులు దండుకుంటున్నారో ఇట్టే అర్థం అవుతుంది. పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు అధికారులు కాస్తా .. పరిశ్రమల అధిపతుల చేతిలో రిమోట్ కంట్రోల్‌గా మారుతున్నారనే విమర్శలు ఉన్నాయి. జిల్లాలో పర్యావరణాన్ని పాడు చేస్తూ జీవరాశులే కాదు ... మనుషుల ఆరోగ్యాన్ని బలి తీసుకుంటున్న కంపెనీలను కట్టడి చేయడంలో పీసీబీ శాఖ అధికారుల తీవ్రవైఫల్యం కనిపిస్తుంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారుల వైపల్యంపై రాష్ట్ర సర్వతోన్నత న్యాయస్థానం మొట్టికాయలు వేయడంతో ప్రభుత్వం పీసీబి చైర్మన్‌గా సీఎస్‌ను నియమించడంతో పాటు మరో 15 మంది సభ్యులను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. ఎప్పుడు జిల్లాలో రాష్ట్ర స్థాయి పీసీబీ అధికారుల బృందం పర్యటించి నిబంధనలకు తూట్లు పొడుస్తూ పచ్చని పల్లెలో విషతూల్యమైన వ్యర్థ పదార్థాలను వదులుతున్న అక్రమార్కులపై ఏ మేరకు కొరడా జులిపిస్తుందో వేచి చూడాల్సిందే.

### నామమాత్రపు ఈటీపీ ప్లాంట్‌లు

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫార్మ కంపెనీల్లో విధిగా ఈటీపీ ప్లాంట్‌లను ఏర్పాటు చేసుకుని కాలుష్య నీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగించుకోవాలి, కొన్ని పరిశ్రమలు ఈ ప్లాంట్‌లు వినియోగిస్తున్నా మరికొన్ని పరిశ్రమలు నామమాత్రంగా వినియోగిస్తూ బహిరంగ ప్రదేశాలలో కాలుష్యాన్ని వదులుతున్నారు. కాలుష్య నియంత్రణ అధికారులు తనిఖీలు కొరవడడంతో ఫార్మా కంపెనీల నిర్వహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

## పోలీస్ త్యాగాలు మరువలేనివి

మొదటి పేజీ తరువాయి

ఈ సంవత్సర కాలంలో దేశంలో అమరులైన 214 మంది పోలీసు సిబ్బంది, జవానుల పేర్లను జిల్లా అధనపు ఎస్పీ నాగేశ్వరరావు పేర్లను స్మరిస్తూ గుర్తు చేసినారు. పోలీసు కళాబృందం సభ్యులు అమరవీరుల త్యాగాలను విస్మరిస్తూ సాంస్కృతిక గేయాలను పాడినారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించి, పోలీసు అమరవీరుల ఆత్మకు శాంతికలగాలని అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు పెట్టి నివాళ్లులు ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజష్ నందలాల్ పవార్ మాట్లాడుతూ శాంతి భద్రతా రక్షణ, సమాజంలో శాంతి నెలకొలనపడంలో యూనిఫామ్ ఫోర్స్, పోలలీసు సిబ్బంది, కేంద్ర బలగాలు,జవానులు నిత్యం పనిచేస్తున్నారని ఎండ, వాన, చలి, రాత్రి పగలు అనే తేడా లేకుండా సమాజంలో శాంతి భద్రతల పౌరుల రక్షణకు 24 గంటలు పనిచేస్తున్నారు అన్నారు. శాంతి భద్రతలను కాపాడుతూ విధి నిర్వహణలో పోలీసు జవాన్లు అమరులవుతున్నారని అన్నారు. పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలు వెలకట్టలేనివని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నారని అన్నారు. పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలు వెలకట్టలేనివని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, వారి త్యాగాలు ఏమిచ్చినా ఏం చేసినా తీర్చలేని, వారి ఆశయ సాధన కోసం పౌరులు పోలీసులు సిబ్బంది అధికారులు పనిచేయాలని అన్నారు. శాంతియుత సమాజ స్థాపనలో అందరూ కలిసి ముందుకు రావాలని అన్నారు. నేటి సమాజంలో ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారంటే పోలీసు అమరవీరుల త్యాగఫలమేనని అన్నారు. మంచిపని చేసినప్పుడు త్యాగాలు చేసినప్పుడు సరైన గుర్తింపు ఉండదు. ఎక్కడో చిన్న తప్పు జరిగితే వ్యవస్థ మొత్తాన్ని చెడుగా చేస్తుంటారు. ఇటాంటి పరిస్థితుల్లో పోలీసు శాఖ, పోలీసులు మనోధైర్యం కోల్పోకుండా అత్యంత అప్రమత్తంగా పనిచేయాలని కలెక్టర్ కోరారు. జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల దినోత్సవం ఆవిర్భావం గురించి వివరించారు. లడఖ్ లోని అక్సాయించిన వద్ద సముద్ర మట్టానికి 6వేల అడుగుల ఎత్తులో ఉన్న భూభాగం హాట్రిస్ప్రింగ్స్ ప్రాంతంలో ఎస్పీ త్యాగి, డియస్పి ధరం సింగ్ ఆధ్వర్యంలో సరిహద్దు ప్రాంతంలో కాపలా కాస్తున్న, రక్కి 10 మంది సిఆర్‌పి జవానులపై 1959 అక్టోబర్ 21వ తేదీన చైనా జావానులు ఆయుదాలతో దాడులు చేయినారు. అక్కడ విథధులు నిర్వహిస్తున్న మన దేశ సైనికులు చైనా సైనికులతో వీరోచితంగా పోరాడి అమరులయ్యారు పూరన్సింగ్, శరణ్వాదాస్, హంగ్ జిత్ సుబా, ఇమాన్ సింగ్, ధరం సింగ్, శినాథ్ ప్రసాద్, శ్చేరింగ్ నోర్డు నోర్పులామా, బేగ్జ మఖన్లాల్లు తమ కర్తవ్యపాలనలో ఆనాడు అమరులయిన జవానులు. ఎస్పీ త్యాగిటీమ్‌ను చైనా సైనికులు బందించి చిత్రహింసలకు గురి చేసినారు. తమ శక్తినిమించిన పోరాటంలో ప్రాణాలు వదిలిన ఈ పది మంది పోలీసులు వవీరోచిత కృత్యం దేశ నరపజలలో విషాదంతో పాటు ఆరాధనాభావాన్ని కూడా కలిగించింది. ప్రతి అక్టోబర్ 21ని పోలీసు అమర వీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్‌డే)గా పాటించాలని నిర్ణయించారు. నాటటి నుండి అక్టోబర్ 21వ తేదిని పోలీసు సంస్మరణదినం (ఫ్లాగ్‌డే)గా జరుపుకుంటున్నాం అన్నారు. నేటి ప్రశాంత సమాజం పోలీసు అమరవవీరుల ప్రాణాల త్యాగ ఫలితమేననని, శాంతి భద్రతలు కాపాడుటలో పోలీసు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తూ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజలకు రక్షణ కల్పిస్తున్నారు అన్నారు. తెలంగాణ రాష్టంలో దేశంలో సంఘ విద్రోహ శక్తుల ప్రభావం తగ్గడంలో, తగ్గించడంలో పోలీసుల విరోచిత కృషి, పోలీసుల ప్రాణ త్యాగ ఫలితమేనని ఎస్పీ తెలిపినారు. ప్రభుత్వ సహాయంతో శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని మునుముందు కూడా శాంతి భద్రతలను కాపాడటంలో ప్రాణాలను సైతం లెక్క చేయక పనిచేస్తామని ఎస్పీ అన్నారు. శాంతి భద్రతలను కాపాడటం కోసం పోలీసు సిబ్బంది నిర్విరామంగా పనిచేస్తూ వారి జీవితాలను సైతం లెక్కచేయడం లేదని, ప్రజలకు భద్రతా భావం కల్పిస్తున్నారని ఎస్పీ అన్నారు. రాత్రి, పగలు, ఎండ, వాన లాంటి వాతావరణ పరిస్థితులను లెక్క చేయక ముందుకు సాగుతున్నారని కొనియాడారు. పోలీసు అమరవవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని వారి సంక్షేమాలకు కృషి చేస్తామని ఎస్పి తెలిపినారు. కలెక్టర్ ఎస్పీ చేతుల మీదుగా పోలీసు కుటుంబ సభ్యులకు అమరవవీరుల త్యాగాల గుర్తుగా జ్ఞాపకాలను బహుకరించారు. పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ 31వ తేదీ వరకు పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫ్లాగ్ డే కార్యక్రమాల్లో ప్రజలు పౌరులు అధికారులు ప్రజా ప్రతినిధులు విద్యార్థులు అందరూ భాగస్వామ్యమై అమరవీరులకు నివాళులు ఘటించాలని ఎస్పీ కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మానాయక్ అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, ఏఆర్ అధనపు ఎస్పీ జనార్ధన్‌రెడ్డి, డిఎస్పీలు రవి, శ్రీనివాస్, ఎఆర్ డిఎస్పీ నరసింహ చారి, ఎఒ మంజు భార్గవి, అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీసు సంక్షేమ సంఘం సభ్యులు వెంకన్న, సిఐలు వీరరాఘవులు, రాజశేఖర్, సురేంధర్ రెడ్డి, శ్రీను, రఘువీర్‌రెడ్డి, రామకృష్ణ రెడ్డి, రజిత రెడ్డి, రాము, లక్ష్మినారాయణ, శివకుమార్, ఆర్‌ఐలు నారాయణరాజు నరసింహ, యస్.ఐ., ఆర్‌యస్‌ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజాన్ని శాంతియుతంగా ఉంచడంలో పోలీసుల పాత్ర మరువలేనిది

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

సోమవారం నల్గొండ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లాగ్ డే) దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం, సమాజ సేవ కోసం అమరులైన ప్రతి పోలీసు కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు. పోలీసులు వారి జీవితాలను పణంగా పెట్టి ప్రజలకు రక్షణ కల్పిస్తారని పోలీస్ స్టేషన్ అంటే భయపెట్టే కేంద్రం కాదని బాధలను తీర్చే కేంద్రమని మంత్రి అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ఎందరో పోలీసులు వారి ప్రాణాలను సైతం పణంగా పెట్టారని నల్గొండ జిల్లాలో సుమారు 15 మంది పోలీసులు అమరులైనారని వారి కుటుంబాలకు తాను అండగా ఉంటానని అమరులైన పోలీసు కుటుంబాలకు సహాయం చేయడం విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి తగు విధంగా ఆదుకుంటామన్నారు. అంతేకాక కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అమరుల పోలీస్ కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 వేల రూపాయల ఆర్థికసాయాన్ని మంత్రి ప్రకటించారు. అంతేకాక వారి పిల్లల ఉన్నత చదువులకు, ఖర్చులకు సైతం అండగా ఉంటానని తెలిపారు. అమరులైన పోలీసుల ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు. సమాజంలో ప్రతి ఒక్కరు పోలీసులను గౌరవించాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ దేశ సేవలో ప్రజల రక్షణకై శాంతి భద్రతలు కాపాడడంలో ప్రాణాలర్పించిన పోలీసులను స్మరిస్తూ వారికి నివాళులర్పించి వారి కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. శాంతి భద్రతలను కాపాడడంలో అతి ముఖ్య పాత్ర పోషించేది పోలీస్ శాఖ అని పరిపాలనలో పోలీసు వ్యవస్థ వెన్నెముక లాంటిదని అన్నారు. అభివృద్ధి పరిగెత్తాలంటే శాంతి భద్రతలు సవ్యంగా ఉండాలని చెప్పారు. మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు రక్షణ కల్పిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రాణాలు కోల్పోతున్న పోలీసులు గొప్పవారని అన్నారు. పోలీస్ విధి నిర్వహణ కత్తి మీద సాములాంటిదని సమాజం అమరులైన పోలీసుల రుణం ఎప్పటికి తీర్చుకోలేదని వారి సేవలకు అందరూ రుణపడి ఉండాలని అన్నారు. నల్గొండ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ చేస్తున్న కృషికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా 214 మంది పోలీసులు చనిపోతే తెలంగాణలో ఒకరు చనిపోయారని తెలిపారు. నల్గొండ జిల్లాలో 1991 నుండి 2024 వరకు 15 మంది పోలీసులు అమరులయ్యారని ప్రాణాలకు తెగించి పోరాడి ప్రాణాలు కాపాడే పోలీసులకు ఈ సందర్భంగా ఆయన వందనం సమర్పించి పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం విధి నిర్వహణలో అమరులైన 15 మంది పోలీస్ కుటుంబ సభ్యులకు మంత్రి ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, అదనపు ఎస్పీ రాములు నాయక్, మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జడ్పిటిసి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ జూకూరి రమేష్, డిఎస్పీలు, పోలీసు అధికారులు, పోలీసు అధికారుల సంఘం నాయకులు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు అమరవీరుల కుటుంబాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రాఘవాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి

: కోమటిరెడ్డి చంద్రారెడ్డి



**బీబీనగర్, అక్టోబర్ 21 పభాతవార్త** బీబీనగర్ మండలం రాఘవాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి దొడ్డి ధాన్యంకు సైతం రూ.500 బోనస్‌ను అందించాలని సిపిఎం రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి రాఘవాపురం సిపిఎం గ్రామశాఖ 9వ మహాసభలను జక్కి మల్లేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ గత పది రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు భారీ ఎత్తున ధాన్యం వస్తుందని, వర్షాలు కురుస్తున్న తరుణంలో వచ్చిన ధాన్యంను వెంటనే కాంటాలు వేసి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. దొడ్డు వడ్లకు సైతం రూ.500 బోనస్‌ను అందించాలన్నారు. రైతు బరోసా కింద డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని, అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలన్నారు. ఇందిరమ్మ కమిటీలు రాజకీయాలకు అతీతంగా ఏర్పాటు చేయాలన్నారు. గృహలక్ష్మి పథఖం ద్వారా ఇండ్లు లేని పేదలను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఇందిరమ్మ కమిటీలదే తుది నిర్ణయం అనే విధానాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ సభలను ఏర్పాటు చేసి లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. అనంతరం సిపిఎం గ్రామశాఖను ఎన్నుకున్నారు. కార్యదర్శిగా మేకల బాబు, సహాయ కార్యదర్శిగా జక్కి మల్లేశంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశంలో మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు మేకల బాలయ్య, ఎర్రోళ్ల రంజిత్, గుంటిమీది శ్రీరాములు, మేకల బలరాం, మూర్తిగళ్ల శ్రీకాంత్ తదితరులున్నారు.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలి



: ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

**బీబీనగర్, అక్టోబర్ 21 పభాతవార్త** రైతులు పండించిన ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని అన్నంపట్ల, ఎర్రబెట్టెతండా, బ్రాహ్మణపల్లి, చిన్నరావులపల్లి, బట్టుగూడెం, గుర్రాలదండి, పెద్దపలుగుతండా, గొల్లగూడెం, ముగ్దుంపల్లి, రావిపహాడ్ తండా, మాదారం, నీళ్లతండాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను ఆశ్రమించి మోసపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంను వెంటనే కొనుగోలు చేసేలా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుభాషిని, తహశ్జీర్ శ్రీధర్, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటేశ్వర్‌రావు, ఎఓ పద్మ, ఎపిఎం శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోళి పింగల్‌రెడ్డి, పొటోళ్ల శ్యామ్‌గౌడ్, గోళి నరేందర్‌రెడ్డి, గడ్డం బాలక్రిష్ణ, సురకంటి సత్తిరెడ్డి, సందిగారి బసవయ్య, బండారు ఆగమయ్య, చెరుకు అచ్చయ్య, కొలిచెలిమె శ్యామ్, దండెం ప్రభాకర్, కాసుల ఆంజనేయులుగౌడ్, కురిమిళ్ల కృష్ణారెడ్డి, చింతల శ్రీనివాస రెడ్డి, బాల్‌రెడ్డి, రాజేందర్ నాయక్, బద్దం వాసుదేవరెడ్డి, నివాస్‌రెడ్డి, రాములు నాయక్, విస్తరణ అదికారులు, కమ్యూనిటి కో-ఆర్డినేటర్లు, గ్రామ సంఘం అధ్యక్షురాలు, విఓఎలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు షాపుల నిరవాణే లక్ష్యంగా ముందుకు సాగాలి

: పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్



**చౌటుప్పల్, అక్టోబర్ 21 పభాతవార్త** మధ్యం రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ పేర్కొన్నారు. మునుగోడు నియోజవకర్గంలోని గ్రామాల్లో బెల్టు షాపుల నివారణే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆశయం, ఆలోచనలో భాగాంగా సోమవారం తాళ్లసింగారం గ్రామంలో మహిళలకు బెల్టు షాపుల నివారణపై అవగాహన సదస్సుతో పాటు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఈ రోజు నుంచి గ్రామంలో బెల్టు షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బెల్టు షాపుల నిర్వాహణ చేసినట్లైతే తమకు వెంటనే సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు సుర్వి నర్సింహాగౌడ్, ఎస్ఐ లక్ష్మణ్, నాయకులు దొనకొండ కృష్ణ, మహిళా సంఘం అద్యక్షురాలు కవిత, దొనకొండ మంజుల, సుక్క సంగీత, సుజాత, మండారి మార్కు, డి.బాలయ్య, నల్ల గణేష్, ఊదరి నర్సింహా, దొనకొండ కృష్ణ, నర్సింహా, మట్టపల్లి శ్రీశైలం, సుక్క నర్సింహా, మారయ్య, సుక్క కృష్ణ,జనార్ధన్, అంజయ్య, లక్ష్మయ్య, ఓలమ్మ, జయమ్మ తదితరులున్నారు.

# ఉపాధ్యాయుడు వెంకటాచారికి టీచర్ ఎక్సలెన్స్ అవార్డు ప్రధానం

**బీబీనగర్, అక్టోబర్ 21 పభాతవార్త** బీబీనగర్ మండలంలోని చిన్న రావుపల్లి మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల ఉపాధ్యాయులు గడగోజు వెంకటాచారి విద్యా రంగంలో చేసిన కృషికి ఎంపిక కాబడి ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని శారద ఎడ్యూకేషన్ సొసైటీ వారు హైద్రాబాద్ బిర్లా ఆడిటోరియంలో అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వెంకిర్యాల కాంప్లెక్స్ ఉపాధ్యాయురాలు అరుణ, స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాసి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.




# చెన్నకేశవులు సేవలు చిరస్మరణీయం

*నిడమనూరు, అక్టోబరు 21, ప్రభాతవార్తః*



అమరవీరుడు చెన్నకేశవులు సేవలు చిరస్మరణీయమని ఎస్ఐ గోపాల్‌రావు అన్నారు. సోమవారం నిడమనూరు మండల కేంద్రంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు మరువలేమని వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నరేందర్, సైదానాయక్, అప్పారావు, రమేష్, ఉషా, ఈశ్వర్, హనుమంతరావు తదితరులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

# విద్యుదాఘాతంతో పాడిగేదెల మృతి

రూ.1.20లక్షల ఆస్తినష్టం





**కట్టంగూర్,అక్టోబర్ 21,ప్రభాతవార్త** కట్టంగూర్ మండల కేంద్రంలోని అంబటివాగునకు చెందిన ముదిరెడ్డి భద్రమ్మ రోజు మాదిరిగానే తన పాడి గేదెలను మేపేందుకు వెళ్లుచుండగా బీసీ హాస్టల్ కు విద్యుత్ సరఫరా చేసే విద్యుత్‌లైన్ తెగి నేలపై పడింది. ఈక్రమంలో 1 లక్ష, 20 వేల విలువ చేసే రెండు పాడి గేదెలు ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తగిలి షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి. గేదెల వెనకాలే వెళ్తున్న భద్రమ్మ గమనించేసరికి రెండు గేదెలు అప్పటికే చనిపోయినట్లు గుర్తించింది. సమాచారం అందుకున్న విద్యుత్ లైన్మెన్ పి.రవి అక్కడికి చేరుకొని వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేసి,విద్యుత్ సరఫరా అయ్యే కరెంటు తీగలను ఆయన తొలగించారు. అదేవిధంగా విషయం తెలుసుకున్న మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిరిగిరి కుమార్ రెడ్డి మరియు ఇన్చార్జి మండల పంచాయతీ అధికారి చింతమల్ల చలపతి పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్‌గౌడ్‌లు సంఘటన స్థలాన్ని సందర్శించి ప్రమాద ఘటనపై బాధితురాలిని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచనామా నిర్వహించారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత రైతు ముదిరెడ్డి భద్రమ్మ ప్రభుత్వాన్ని కోరారు.

# సరదాగా ఈతకు వెళ్లి బాలుడు మృతి

*నాగారం 21 ప్రభాతవార్త*



సెలవు రోజు కావడంతో సరాదాగా ఈతకు వెళ్లిన బాలుడు అనంత లోకాలకు వెళ్లిన దురదృష్టకర సంఘటన నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట బిక్కేరు వాగులో చోటు చేసుకుంది. వివరాలల ప్రకారం గ్రామానికి చెందిన ఖమ్మంపాటి నాగరాజు-ఉపేంద్ర దంపతులకు ముగ్గురు కుమారులు. వారిలో పెద్దవాడైనా మనీశ్వర్(11) ఆదివారం సెలవు రోజు కావడంతో స్నేహితులతో కలిసి దాదాపు మూడున్నర గంటల సమయంలో బిక్కేరు వాగులోకి ఈతకు వెళ్లి ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తు జెసిబిల ద్వారా తీసి ఉన్న గుంటలో పడి గల్లంతయ్యాడు. సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు స్థానికుల పోలీసుల సహకారంతో రాత్రి 8 గంటల వరకు గాలించినప్పటికి బాలుడి ఆచూకీ లభ్యం కాలేదు. తిరిగి సోమవారం ఉదయం గాలింపు చర్యలు చేపట్టగా చెక్ డ్యాం కింద శవమై తేలినట్లు స్థానికులు గుర్తించారు. దీంతో బాలుడి కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాలుడి తల్లిదండ్రుల రోదనలు గ్రామస్తులను కంటతడి పెట్టించాయి. మృతుడి తండ్రి నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి హాస్పటల్‌కు తరలించినట్లు ఎస్ఐ ఐలయ్య తెలిపారు.

# చెరువులో పడి వ్యక్తి మృతి

**మునగాల ప్రభాతవార్త:**



చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఆకుపాములలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పచ్చిపాల కోటయ్య 40 సంవత్సరాలు పశువులు మేపేందుకు వెళ్లి చెరువులకు వెళ్లిన వాటిని తీసుకొచ్చే క్రమంలో ప్రమాదవశాత్తు చెరువులో పడినట్లు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫైర్ గజ ఈతగాళ్లు సిబ్బందికి సమాచారం అందించగా గల్లంతైన వ్యక్తికి గాలింపు జరిపి మృతదేహం బయటికి తీయడం జరిగింది. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.

# అభివృద్ధి పనులతో ప్రాధాన్యత : ఎమ్మెల్యేపద్మావతిరెడ్డి

నడిగూడెం,అక్టోబర్21,ప్రభాతవార్త :



అభివృద్ధి పనులతో ప్రాధాన్యత కల్పిస్తూ నిధులు విడుదల చేయిస్తున్నట్లు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలో పలు అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. నడిగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బృందావనపురం,రత్నవరం గ్రామంలో అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఇప్పటికే గ్రామాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలుకు చర్యలు తీసుకుందని అన్నారు. అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. అందరు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులను చేపట్టాలని అన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని అన్నారు. దళారుల భారిన పడకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని అన్నారు. మద్దతు ధరను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకట్‌రెడ్డి, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ఇమామ్, కాంగ్రెస్ నాయకులు గుండు శ్రీనివాస్, ఏపూరి సుధీర్, పగడాల ప్రభాకర్‌రెడ్డి, గడ్డం మల్లేష్‌యాదవ్, రమేష్‌ప్రసాద్, పందిరి వెంకట్‌రెడ్డి, పుట్ట రమేష్, సింగిల్‌విండో చైర్మన్ కొల్లు రామారావు, వ్యవసాయ అధికారి దేవ ప్రసాద్, డీఈవో కిరణ్‌కుమార్‌రెడ్డి,పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

నడిగూడెం,అక్టోబర్21,ప్రభాతవార్త :



విధి నిర్వహణలో అమరులైన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ స్థానిక శ్రీసాయిపబ్లిక్ స్కూల్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు అమరులైన పోలీసులకు సోమవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సులోచన, కరస్పాండెంట్ మహేష్ మాట్లాడుతూ ... సమాజం కోసం, ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. సంఘ విద్రోహ శక్తుల నుంచి కాపాడుతూ వారు అందిస్తున్న త్యాగాలు, సేవలు మరువలేనివని అన్నారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మునగాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ని ఏర్పాటు చేయాలి

మునగాల ప్రభాతవార్త:

మునగాల మండల కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయించాలని కోదాడ ఎమ్మెల్యే నల్లమాద పద్మావతి రెడ్డికి కోదాడలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త గంధం సైదులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొప్పులు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కోదాడ నియోజకవర్గానికి ఈ సెంటర్‌ను మంజూరు చేసినందున అందుకు అనుగుణంగా జాతీయ రహదారిపై ఉండే మునగాల మండలంలోని ఎస్ఎం పేట వద్ద గల ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేస్తే వాహన రాకపోకలు కూడా ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు. కోదాడ సూర్యాపేట నియోజకవర్గం మధ్యలో అందుబాటులో ఉన్న మునగాల



మండలంలో శంకుస్థాపన చేయించాలన్నారు. త్వరలోనే ఈ విషయమై అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయనున్నట్లు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గంధం సైదులు, కాసర్ల కోటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ కే.బుచ్చి పాపయ్య, కాసర్ల శ్రీనివాస్, జె.వెంకటేశ్వర్లు, గట్టు ఉపేందర్, ఏనుగుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ధరలను తగ్గించాలని ధర్నా

నడిగూడెం,అక్టోబర్21,ప్రభాతవార్త :



పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని రైతు బంధు నిధులు వెంటనే విడుదల చేయాలని సీపీయం మండల కమిటీ ఆద్వర్యంలో సోమవారం ఎమ్మార్వో ఆఫీసు ముందు ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తహసిల్దార్ హేమలతకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈస ందర్భంగా మండల సీపీయం కార్యదర్శి బెల్లకొండ సత్యనారాయణ మాట్లాడుతూ .. పెంచిన ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. ధరలు పెంచి మోయలేని భారం మోపారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఏనుగుల వీరాంజనేయులు, సుధాకర్‌రెడ్డి, మస్తాన్, వెంకట్‌రెడ్డి, తిరుపయ్య, శ్రీనివాస్, నాగరాజు, లింగయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## శతాబ్ది మాతృమూర్తికి సన్మానం

### 100 యేండ్లు పూర్తి చేసుకున్న వృద్దురాలు



**చిలుకూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని జెజె నగర్ కాలని వాసి ముదిగొండ కనకమ్మ భర్త వీరయ్య 100 వసంతాలు పూర్తి చేసుకుని 101వ వసతంతోకి అడుగు పెట్టిన మాతృమూర్తికి సోమవారం కుటంబ సభ్యులతో పాటు పలువురు సన్మాణించారు. వృద్దురాలుకి ఆరుగురు కుమారులు ముదిగొండ సైదులు, హుసేన్, ఎర్రయ్య, ముత్తయ్య, సాలయ్య, చీరంజీవితో పాటు ఇద్దరు కుమార్తెలు అక్కమ్మ, కామేశ్వరిల ఈ కుటంబంలో మనవళ్లు, మనవరాళ్లు, ముని మనవళ్లతో కలిపి 72 మంది ఉన్నట్లు తెలిపారు. కనకమ్మ నేటికి శారీరక పటుత్వంతో తన పనులను తానే స్వయంగా చేస్తు పాటలు పాడుతూ పలువురుని ఆశర్య పరుస్తంది.

## పరీక్షల నిర్వహణ పరిశీలన

నడిగూడెం,అక్టోబర్21,ప్రభాతవార్త :



మండలంలోని తెల్లబెల్లి స్కూల్ కాంప్లెక్ పరిధిలో పాఠశాలలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి సోమవారం తనిఖీ చేశారు. శ్రీరంగాపురం, చాకిరాల, రత్నవరం గ్రామాల్లో పాఠశాలలను తనిఖీ చేసిన అనంతరం ఎస్ఏ1 పరీక్షల నిర్వహణను పరిశీలించారు. పరీక్షలు పూర్తి కాగానే జవాబు పత్రాలను మూల్యాంకనం చేసి రిజిష్టర్‌లో మార్కులను నమోదు చేయాలని అన్నారు. మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ నందిగామ రామారావు, ప్రధానోపాధ్యాయులు శారద, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, నరేష్, రవీందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

నడిగూడెం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

కే.ఎల్.ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు హాస్టల్ వసతి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కళాశాల ప్రవేశద్వారం నుంచి లోపలి వరకు సీసీ రోడ్డు నిర్మాణం కళాశాలకు రెండు వైపులా ప్రహరీ క్రీడా మైదానం అభివృద్ధి కోసం నిదులు కేటాయించాలని కోరుతూ కళాశాల ప్రిన్సిపల్ డి.విజయ నాయక్ సోమవారం కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమస్యలు ఎదున్న పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జానీ పాషా, శ్రీధర్, కృష్ణ, మహేష్, ఈశ్వర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో సమస్యల పరిష్కారానికి కృషి

కోదాడ ప్రభాతవార్త:



స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని, ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించి ఆసుపత్రిని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని కోదాడ ఎంఎల్ఏ పద్మావతి రెడ్డి తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆమె సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి రోగులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందుతున్నదా అని ఆరా తీశారు. వైద్యులతో మాట్లాడి కల్పించాల్సి న సౌకర్యాలు గురించి తెలుసు కున్నారు. అనంతరం జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కోదాడ ఆసుపత్రిని ఇప్పటికే 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేశా మన్నారు. ఆసుపత్రిలో అవసరమైన సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. వైద్యులు కూడా రోగులకు అవసరమైన, నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్‌డీవో సూర్యా నారాయణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ, పీసీసీ డెలిగేట్ చింతకుంట్లలక్ష్మీనారాయణ రెడ్డి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కిట్స్‌లో మాట్లాబ్ అండ్ సిమూలింక్‌పై వర్క్ షాప్



**కోదాడ ప్రభాతవార్త:** స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం బీటెక్ థర్డ్ ఇయర్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విద్యార్థినులకు మాట్లబ్ అండ్ సిములింక్ అనే అంశంపై వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌లో రిసోర్స్ పర్సన్ శరత్ చంద్ర పాల్గొని విద్యార్థులకు మాట్లాబ్ అండ్ సిములింక్ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రస్తుతం ఈ టెక్నాలజీ ఎలక్ట్రిక్ వెహికల్స్‌లో, డిఫెన్స్‌లో వినియోగించడం జరుగుతుందన్నారు. మట్లబ్ అండ్ సిమిలింక్ ఎలా నేర్చుకోవాలో మూడు రోజులపాటు విద్యార్థులకు వర్క్ షాపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యప్రకమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.నాగార్జున రావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.గాంధీ, ఎలక్ట్రికల్ హెచ్‌వోడీ డాక్టర్ మొహమ్మద్ ఐజాజ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వీరి గతి ఇంతేనా...!

ఒకే కుటుంబంలో ఐదుగురు మృత్య ఘోష

మాట ఇచ్చి నిలుపుకొని గత ప్రభుత్వం

8 సంవత్సరాల నుండి దక్కని ఆర్థిక సహాయం..!!

చెప్పులు అరిగేలా కలెక్టర్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు

**నల్లగొండ, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** నల్లగొండ ఉమ్మడి జిల్లాలో పాటు రాష్ట్రాన్ని ఉలిక్కిపడేలా చేసిన సంఘటన 8 సంవత్సరాల క్రితం నల్లగొండ జిల్లాలోని కేతేపల్లి మండలంలో జరిగింది. ఈతకు వెళ్లి ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు నీటిలో మునికి మృతి చెందారు. దీంతో అప్పటి ప్రభుత్వం మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి మూడు లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చి ఒక్క లక్ష రూపాయలు ఇచ్చి అధికారులు చేతులు దులుపుకున్నారు. వివరాలలోకి వెళ్లితే కేతేపల్లి గ్రామానికి చెందిన పసల లూర్దు రాజు కుమార్తెలు పూజిత (13), సాత్విక (10), పసల రాజు, జ్యోతి దంపతుల కుమార్తె తేజ (10) కుమారుడు సిరిల్ (8), పసల ఆరోగ్యయ్య కుమారుడు పవన్ కుమార్ (14)లు 2017 సంవత్సరంలో సాయంత్రం సమయంలో గ్రామ సమీపంలో ఉన్న నిమ్మలమ్మ చెరువులో ఈతకు వెళ్లి చెరువులోనే మునిగి చనిపోయారు. ఈ ఘటన నల్లగొండ ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్రాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఈ విషయాన్ని తెలుసుకున్న అప్పటి జిల్లా కలెక్టర్ గౌరవ ఉప్పల్ మృతులకు ఒక్కొక్కరికి



మూడు లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఆ తరువాత మృతులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం చెల్లించి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. ఆ బాధితులు మిగిలిన ఆర్థికసాయం కోసం 8 సంవత్సరాలుగా చెప్పులు అరిగేలా కలెక్టర్ కార్యాలయానికి తిరిగిన మిగిలిన ఆర్థిక సాయం అందడం లేదు. మేమున్నామంటూ రాజకీయ నాయకులు బాధితుల పక్కన నిలబడి ఫోటోలు దిగి ఓట్లు సంపాదించుకున్నారే తప్ప వారికి న్యాయం జరగలేదు. రాజకీయ నాయకులు పథకాలకు లక్షలను కుమ్మరిస్తున్నారు. కానీ పేదవాని ఇంటిలో దీపం వెలిగియడానికి ఆసరాగా ఉండటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పేదల ప్రభుత్వంగా పేరు చెప్పుకునే ఇప్పటి ప్రభుత్వంలోనైనా బాధితులకు న్యాయం జరుగుతుందా పలువురు అభిప్రాయపడుతున్నారు.




## బాధ్యతగా పని చేసి రైతులకు సేవ చేయాలి

..ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ,21అక్టోబర్,ప్రభాతవార్త:** వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులుగా బాధ్యతగా పని చేసి రైతులకు సేవ చేయాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సూచించారు.సోమవారం పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన మొదటి పాలక వర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున , మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, మార్కెట్ కమిటీ కార్యదర్శి కిరణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## చౌగోని నాగరాజు సేవలు చిరస్మరణీయం

మాజీ జడ్పీటీసి మాద యాదగిరి



**కట్టంగూర్, అక్టోబర్ 21 ప్రభాతవార్త** పోలీస్‌శాఖలో పనిచేస్తూ విధినిర్వహణలో అమరుడైన చౌగోని నాగరాజు సేవలు చిరస్మరణీయమని మాజీ జడ్పీటిసి మాద యాదగిరి పేర్కొన్నారు.సోమవారం మండలంలోని అయిటిపాములలో అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అయిటిపాముల గ్రామపంచాయతీ పరిధిలోని రసూల్‌గూడెంకు చెందిన అమర పోలీస్ చౌగోని నాగరాజు విగ్రహానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాగరాజు సేవలను కొని యాడారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి,పిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్,మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, కట్టంగూర్ సబ్ఇన్‌స్పెక్టర్ రవీందర్, మాజీ సర్పంచి బెజవాడ సరోజనసైదులు, మాజీ ఉపసర్పంచి ముత్యాల లింగయ్య, మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం,ముక్కాముల శేఖర్, రెడ్డిపల్లి వీరస్వామి,గోశిక అంజన్‌కుమార్,బొజ్జ శ్రీను, అనంతుల సైదులు పాల్గొన్నారు.

## సంస్థాన్‌నారాయణపురంలో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త



జుగ్రామాల్లో మౌళిక సదుపాయాలను కల్పించాలన్న లక్ష్యంతో స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిరంతరం పాటుపడుతున్నాడని పలువురు పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సహకారంతో ఎన్ఆర్ ఈజీఎస్ నిధులు రూ.45 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఎంపిడిఓ కె.నర్సింహారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎతం జానయ్య, పంచాయతీ కార్యదర్శి పగిళ్ల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు మందుగుల బాలకృష్ణ, ఉప్పల లింగస్వామి, గుత్తా ప్రేమ్‌చందం రెడ్డి, కరంటోతు భిక్షపతినాయక్, జక్కిడి చంద్రారెడ్డి, కొనరెడ్డి నర్సింహ, అంది యాదయ్య, ఉప్పల నాగరాజు, రవి, వనం వెంకటేశం, బల్లుగు శివ, సిహెచ్.అంజయ్య, శ్రీను, అంతటి ఇస్తారి, గోపాల్ తదితరులున్నారు.

## రైతుల అభివృద్ధికి కోణం ఫౌండేషన్ కృషి అభినందనీయం

జిల్లా వ్యవసాయాధికారి పి.శ్రావణ్‌కుమార్



**కట్టంగూర్,అక్టోబర్ 21,ప్రభాతవార్త** రైతుల అభివృద్ధి,సంక్షేమంకోసం కోణం ఫౌండేషన్ చేస్తున్న కృషి ఎంతో భినందనీయం అని జిల్లా వ్యవసాయశాఖ అధికారి పి.శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలోని కార్యాలయంలో సోమవారం కోణం ఫౌండేషన్ సహకారంతో కట్టంగూరు ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ నిర్వహిస్తున్న కస్టమ్ హైరింగ్ సెంటర్ పోస్టర్ ఆయన ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న,సన్న కారు రైతులు కస్టమ్‌హైరింగ్ సెంటర్ సేవలను వినియోగించు కొని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రైతులు వ్యక్తిగతంగా ఆధునిక పరిజ్ఞానంతో కూడిన స్ప్రేయర్లు,డ్రోన్లు, నానో ట్రాక్టర్లు, మల్టీ సీడర్లు నిర్వహించుకోవడం కష్టతరం అని అన్నారు. రైతులు కోణం ఫౌండేషన్ తమ సేవా కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న కస్టమ్ హైరింగ్ సెంటర్ సదుపాయాలను ఈ వాట్సప్ నెంబర్ 7780507439 ద్వారా సులువుగా పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని చంద్రకళ, ఎఫ్‌పిఓ సంస్థ చైర్మన్ సైదమ్మ,సీఈఓ నరేష్,కోణం ఫౌండేషన్ సిబ్బంది మహేష్, నరేష్,అంజయ్య పాల్గొన్నారు.

## ఆనాథ వృద్ధుని ఆశ్రమంలో చేర్పించిన హరికృష్ణ

చిట్యాల,అక్టోబర్ 21,ప్రభాతవార్త

చిట్యాల మండల కేంద్రంలో మతిస్థిమితం లేకుండా తిరుగుతున్నా ఓ అనాథ వృద్ధుని ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల కేంద్రంలో ఉన్న అమ్మ నాన్న ఆనాథ ఆశ్రమంలో చేర్పించి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు.ఈసందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ చిట్యాల మండలకేంద్రంలో గత కొద్దిరోజుల నుంచి మతిస్థిమితం లేకుండా రోడ్డుపై తిరుగుతు ఆనారోగ్యం బారిపడి ఉన్న అనాథ వృద్ధుని చిట్యాల మండల ఎస్ఐ ధర్మా సహకారంతో ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నాడు యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని అమ్మనాన్న ఆనాథ ఆశ్రమ నిర్వహకుడు గట్టు శంకర్ తో మాట్లాడి ఆశ్రమంలో చేర్పించారు. ఈకార్యక్రమంలో రాధారావు గిరి, సైదులు, లవకుమార్ తదితరులు ఉన్నారు.



## తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జిల్లా అధికార ప్రతినిధి శంకరయ్య

బీబీనగర్, అక్టోబర్ 21 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం చిన్నరావులపల్లి గ్రామానికి చెందిన సోమవారం శంకరయ్య తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా తాను చేసిన ఉద్యమాలను గుర్తించి తనను జిల్లా అధికార ప్రతినిధిగా గుర్తించినందుకు రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు క్రిష్టఫర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ కారులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

నార్కట్‌పల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త





పట్టణ కేంద్రంలోని సన్‌షైన్ అవెన్యూ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం రెండు సంవత్సరాలు కొనసాగు తుంది. అధ్యక్షునిగా కొప్పు రాము, ఉపాధ్యక్షులుగా గున్‌రెడ్డి లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కంబాలపల్లి అంజయ్య, జాయింట్ సెక్రటరీగా పి.శ్రీనివాస్, ట్రెజరర్‌గా జి.శివకుమార్, జాయింట్ ట్రెజరర్‌గా కె.శ్రీనివాస్ చౌదరి, ఎక్స్యుట్ సభ్యులుగా ఎన్.మన్మధరెడ్డి, అమరవాజి రాజు, పి.వెంకన్న, ఎ.నర్సారెడ్డిలు ఎని న్నకయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కొప్పు రాము మాట్లాడుతూ కాలనీలో ఓనర్స్ సహకారంతో బిటి రోడ్డు నిర్మించడంతో పాటు, మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో గంగారావ్, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, పవన్ పవార్, శ్రీనివాస్‌రావు, ముత్యాల్‌రావు, ఆర్.వెంకట్ రెడ్డి, పి.రవి, జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తిని దళారుల చేతిలో పెట్టి మోసపోవద్దు

..డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి



**మునుగోడు,21అక్టోబర్,ప్రభాతవార్త:** రైతులు తాము పండించిన పత్తిని దళారుల చేతిలో మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తిని కొనుగోలు చేస్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.సోమవారం మునుగోడు మండల కేంద్రంలోని కార్తికేయ కాటన్ జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కనీస మద్దతు ధర పొందాలంటే 12 శాతం తేమ తేమ ఉండేవిదంగా చూసుకొని రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు.దళారుల చేతిలో మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వం సిసిఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని అన్నారు.రైతులు నేరుగా వస్తే సిసిఐ అధికారులు కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు.రైతుల మాటున దళారులు కొనుగోలు కేంద్రాలకు వసేనత వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జాజుల అంజయ్యగౌడ్ మాజి ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్, వేంరెడ్డి జితేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు, యువజన కాంగ్రెస్ పార్టీ మాజి జిల్లా అధ్యక్షులు పాల్వాయి జితేందర్‌రెడ్డి, మాజి సర్పంచ్ మిర్యాల వెంకనన, బూడిద లింగయ్య యాదవ్, పాలకూరి యాదయ్య, జాల వెంకన్న యాదవ్, బొల్లం వెంకన్న యాదవ్,పందుల భాస్కర్ ,జిట్టగోని యాదయ్య, సాగర్ల లింగస్వామి, గండు లక్ష్మయ్య,వత్రం వెంకన్న, దుబ్బ ప్రభాకర్, మండల ఆర్ఐ నాగరాజు, వ్యవసాయశాఖ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నాటుకోళ్ల పెంపకంతో ఉపాధి పొందుతున్న యువత

*చండూరు రూరల్,21అక్టోబర్,ప్రభాతవార్త:*



నేడు పోటీ ప్రపంచంలో యువత వివిద ఉద్యోగాలు,ఆయా రంగాలలో పోటీపడుతూ తమకు సరైన రంగాలలో అవకాశాలు దొరకక కొత్త కొత్త ఉపాధిఅవకాశాలను నేడు యువత ఎన్నుకుంటున్నారు.అందులోభాగంగానే చండూరు మండలం పడమటి తాళ్ల గ్రామానికి చెందిన జిల్లా రాజీవ్ ఉన్నత విద్యను అభ్యసించి చండూరు పట్టణంలో ఆటోమొబైల్స్ షాపు కొన్ని సంవత్సరాలుగా నిర్వహించి పోటీ ప్రపంచంలో పోటీ పడలేక తన సొంత ఊరిలోనే నాటుకోళ్ల పెంపకంతో ఉపాధి పొందాలన్న ఆలోచనతో కోళ్లఫారం నిర్మించి తాను ఉపాధి పొందుతూ మరికొంతమందికి ఉపాధి కల్పిస్తున్నారు. నాటు కోళ్ల డిమాండ్ ఉండటంతో బ్యాంకు లోన్ తీసుకుని కోళ్లఫారం ఏర్పాటు చేసి నాటుకోళ్లను పెంచి కిలో రూ.400ల చొప్పున విక్రయిస్తూ ఉపాధిపొందుతున్నాడు. చాలామంది నాటు కోళ్లు కొనడానికి ఆసక్తి చూపుతున్నారు.దీంతో డిమాండ్ కాస్త ఎక్కువగా ఉన్నది.దీనివల్ల యువత ఎక్కడో ఏ ప్రాంతంలోనో చదువుకొని స్థిరపడడానికికంటే ఉన్న ఊరిలోనే తనకున్న వ్యవసాయ భూమిలో నాటుకోళ్లను పెంచి తనతోపాటతు మరికొందరికి ఉపాధి కల్పించాలనే అలోచనతో మండలంలో నాటుకోళ్ల పెంపకంపై యువత ఆసక్తి చూపుతున్నారు.



## ఘనంగా విగ్రహ,ధ్వజ స్థంభ మహోత్సవం

..ప్రత్యేక పూజలు నిర్వహించిన పాశం సురేందర్‌రెడ్డి
...ఆలయ నిర్మాణానికి విరాళం



**మర్రిగూడ,21అక్టోబర్,ప్రభాతవార్త:** మర్రిగూడ మండలంలోని ఖుదాభక్షుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సాయిబండతండాలో గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ మేరమ్మ యాడి శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన ,ధ్వజస్థంభ మహోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజి నల్లగొండ జిల్లా ఫైనాన్స్ కమిటి మెంబర్ జడ్పీటిసి పాశం సురేందర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలు, సమృద్ధిగా పాడి పంటలు పండి ఆనందంగా ఉండాలని ప్రార్థించారు.మేరమ్మ ఆలయ నిర్మాణానికి 2లక్షల 50వేల రూపాయలు విరాళం అందించడంతో పాటు,సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి ,ఆలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందించారు.ఈ సందర్భంగా గిరిజన సోదరులు సురేందర్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మానాయక్, పాండు నాయక్ ,శ్రీను నాయక్,సుధాకర్ నాయక్,కొర్ర శ్రీను,లక్ష్మణ్,జటావత్ హనుమంత్, పందుల పాండు గౌడ్, దామెరభీమనపల్లి మాజి ఎంపిటిసి సిలివేరు విష్ణు,ఉరిపక్క జంగయ్య, ఎండి జావేద్, కారింగు యాదయ్య, కోట్ల మధుకర్, కారింగు నర్సింహ, చింతల శ్రీను, మైలారపు గిరి, బొడ్డుపల్లి సైదులు, దూసారి పాండు గౌడ్,మిడెనద కొండయ్య ,వహీద్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాద్యాయునిపై వస్తున్న ఆరోపణలు అవాస్తవం

..మండల ఉపాద్యాయ సంఘాలు

**చండూరు,21అక్టోబర్,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ప్రధానోపాద్యాయునిపై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని, మధ్యాహ్న భోజనం వండే మహిళలు చేస్తున్న ఆరోపణలను ఖండిస్తున్నట్లు మండల ఉపాద్యాయ సంఘాలు ఎస్‌సిఎస్‌టియుఎస్,పిఆర్‌టియు తెలంగాణ,టిపియుఎస్, ఎఎస్‌యుటిఎఫ్ సంఘాలు తెలిపాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరు ప్రధానోపాద్యాయులు అన్ని పాఠశాలల్లో స్నేహపూర్వక వాతావరణంలో పని చేసేవిదంగా సహకరించాలని కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా ఉపాధ్యాయ సంఘాల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాంబాబు, వై.యాదగిరి, డి.కిషన్, ప్రసాద్, బాలస్వామి, గురజాల ధనయ్య ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభిరాముని సన్నిధిలో సుదర్శన హోమం



**నార్కట్‌పల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త** మండలంలోని అనంత స్వర్ణగిరి శ్రీశ్రీ పట్టాభి సీతారామ చంద్రస్వామి దేవాలయంలో ఆశ్వీయుజ బహుళ పంచమి సోమవారం రోహిణీ నక్షత్రం ను పురస్కరించుకుని సోమవారం ఆలయ ప్రధానార్చకులు ఉత్తరపల్లి మణికంఠా చార్యులు, పురోహితులు ఉత్తరపల్లి నర్సింహ్మాచార్యుల అర్చకత్వంలో దివ్య సుదర్శన హోమం కార్యక్రమాన్ని శాస్త్రోకత ంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపకులు ఉండ్ర లింగారెడ్డి భాగ్యమ్మ, సహాయ అర్చకులు మునోజు నవీన్ శర్మ, గాంధి గుడి అర్చకులు చొల్లేటి ప్రవీణ్ కుమార్ శర్మ, కొత్తపేట నర్సింహ్మాచారు ్యలు, గట్టోజు విక్రమ్ శర్మ, గుండెబోయిన మల్లేష్, సైదులు, సంతోష్ కుమార్, సరిత, యాదమ్మ, యాట వెంకన్న, ప్రజ్ఞాపురం సత్తయ్య, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మునుగోడు వార్త



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి

*చండూరు రూరల్,21అక్టోబర్,ప్రభాతవార్త:*



మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో చండూరు మండలంలోని 12 గ్రామాల్లోని 22 మంది లబ్దిదారులకు మంజూరు అయిన 5లక్షల 51వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొరిమి ఓంకారం చండూరు మండలంలో సోమవారం పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మాజి ఎంపిటిసి ఇరిగి రాజు, పోలు వెంకట్‌రెడ్డి,మాజి సర్పంచ్ సాపిడి రాములు, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు కలకొండ వెంకటయ్య,చొప్పరి యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

*మునుగోడు,21అక్టోబర్,ప్రభాతవార్త:*



మండలంలోని రత్తిపల్లి గ్రామానికి చెందిన గాదె శ్రీను,గాదె లావణ్య అటీవల అనారోగ్యానికి గురికాగా విషయాన్ని స్థానిక నాయకులు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు.అట్టి చెక్కులను సోమవారం రత్తిపల్లి మాజి సర్పంచ్ మాదగోని రాజేష్ గౌడ్ గ్రామస్తులతో కలిసి లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నర్సింహ,భిక్షమయ్య,యాదయ్య,నర్సింగ్ రావు, పాండు,శంకరయ్య, మల్లయ్య,మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో 'మనం' ద్వారా అన్నదానం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో బాటసారులకు, నిరుపేదలకు "మనం" స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రతి రోజు మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో తమ వంతు సహకారం అందజేస్తూ తన భార్య కోనూరి రుక్మిణి జ్ఞాపకార్థం కోనూరి రవి కుమార్ మరియు వారి కుటుంబ సభ్యులు అన్నదానం కార్యక్రమానికి దాతలుగా భోజనాలను ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో కోనూరి కీర్తి తేజ, మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య , శివరాం, సంస్థ నిర్వాహకులు దైద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.దాతలు కలకాలం బాగుండాలని నిరుపేదలు ఆశీర్వదించారు.ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించడానికి ముందుకు రావాలని వారు కోరారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

### డీసీసీబీ ఛైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి

**చిట్యాల రూరల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే రైతులకు మద్దతు ధర లభిస్తుందని, దళారులకు అమ్మి మోసపోవద్దని డీసీబీ ఛైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో పీఏసీఎస్ వెలిమినేడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆ సంఘం ఛైర్మన్ ఏనుగు రఘుమారెడ్డితో కలిసి సోమవారం ప్రారంభించి మాట్లాడారు. దొడ్డు రకం ఏ గ్రేడ్ రకానికి రూ. 2320, కామన్ రకానికి రూ. 2,300లు ప్రభుత్వం మద్దతు ధర కల్పించినట్లు పేర్కొన్నారు. సన్నరకానికి రూ. 500 ప్రోత్సాహకంగా బోనస్ అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ బొంతల అంజిరెడ్డి, డైరెక్టర్లు పిశాటి భీష్మారెడ్డి, గంగాపురం భాస్కర్ గౌడ్, గడ్డం సత్తిరెడ్డి, టేకుల కవిత అంజిరెడ్డి, మురాల గోపయ్య, మామిడి శ్రీరాములు,



మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, నాయకులు, రైతులు అంతటి నర్సింహ, అందె రాములు, పిశాటి రాంరెడ్డి, మేడి కృష్ణయ్య, కాటం సత్తయ్య, దేవరపల్లి నర్సిరెడ్డి, ఆవుల అంజయ్య, నారగోని నాగరాజు, మెట్టు వెంకటేష్, సింగిరెడ్డి సత్తిరెడ్డి, అందె చందు, అందె నరేష్, జక్కలి రాజు, నాతి స్వామి, అంశల శ్రవణ్, గోలి నరేష్, అందె నరేష్, జక్కిలి రాజు, నాతి స్వామి, అంశల శ్రవణ్, గోలి నరేష్, బైకాని స్వామి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూసి ప్రక్షాళనను అడ్డుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు

*చిట్యాల అక్టోబర్ 21, ప్రభాతవార్త :*



మూసి ప్రక్షాళనను బిఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని వారికి జిల్లా ప్రజలు తగిన బుద్ధి చెప్పుతారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నియోజకవర్గంలోని 80 శాతం ప్రజలు మూసి నీరుపై ఆధారపడి బ్రతుకుతున్నారని మూసీ నదిని ప్రక్షాళన చేస్తే అత్యధికంగా బాగుపడేది మన నకిరేకల్ నియోజకవర్గం అన్నారు. మూసి ప్రక్షాళన కార్యక్రమానికి ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. మూసిని ప్రక్షాళన చేస్తుంటే ప్రతిపక్షాలకు ఎందుకు నొప్పి పుడుతుందని ప్రశ్నించారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో ధర్మారెడ్డి పల్లి కాలువ ద్వారా నిండిన చెరువును పరిశీలించి నీటికి పూజలు నిర్వహించారు. గత ఐదు ంవత్సరాలుగా చెరువులను పట్టించుకోలేదని విమర్శించారు. జిల్లా ప్రజలకు శాశ్వతంగా సాగు తాగునీరుకు ఇబ్బందులు లేకుండా పనులు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. నియోజకవర్గానికి సంబంధించిన బ్రాహ్మణ వెల్లెంల ఐటి పాముల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, నర్రా మోహన్‌రెడ్డి, జడల చిన్న మల్లయ్య యాదవ్, ఐలేష్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఏ గ్రేడ్ లక్ష్యంగా అధ్యాపకులు కృషి చేయాలి

### క్రమశిక్షణ, బోధన పరిశోధనపై దృష్టి సారించాలి – అల్తాఫ్ హుస్సేన్

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త** మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం రాబోవు నాక్ అక్రెడిషన్‌లో 'ఏ' గ్రేడ్ సాధనకు అధ్యాపకులు పూర్తి స్థాయిలో కృషి చేయాలని ఎంజియు ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ అధ్యాపకులకు సూచించారు.ఎంజియు నూతన ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సోమవారం అధ్యాపకులతో సమావేశంలో వారికి 'ఏ' గ్రేడ్ సాధనలో వారి పాత్రపై దిశా నిర్దేశం చేశారు.అధ్యాపకులు సమయపాలన , బోధన పరిశోధనపై దృష్టి సారించి విద్యార్థుల్లో క్రమశిఓన మరియు జిజ్ఞాసను పెంపొందించే ప్రయత్నాలు చేయాలన్నారు.విద్యార్థులకు బయోమెట్రిక్ హాజరు పద్ధతిని పున: ప్రారంభిస్తామని, తప్పనిసరిగా 75



శాతం హాజరు ఉన్నవారికే పరీక్షలకు అనుమతించనున్నట్లు ఆయన తెలిపారు.ఇంటర్నల్స్ మరియు ఎక్స్‌టర్నల్స్ మూల్యాంకనాలు సైతం అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ అలువాల రవి, ఓఎస్‌డి కొప్పుల అంజిరెడ్డి, ప్రిన్సిపాళ్ళు అరుణప్రియ, సుధారాణి, వెంకటరమణారెడ్డి, ప్రేమ్ సాగర్, డీన్లు సరిత, వసంత, రేఖ, ఆకుల రవి, దోమల రమేష్, మిర్యాల రమేష్, మాధురి, రూప, మద్దిలేటి, ఉపేందర్ రెడ్డి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త*



జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా చిరుమర్తి ఉపేందర్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోమవారం ఉపేందర్‌కు నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి,చిరుమర్తి అశోక్,మేడివెంకన్న,మండలనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా సుదర్శన హోమం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త*

మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలో భక్తుల కొంగుబంగారంగా వెలసిన హరిహర క్షేత్రం శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో ప్రతి నెల రోహిణి నక్షత్రంను పురస్కరించుకుని స్వామి వారి సన్నిధిలో శ్రీ సుదర్శన హోమం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.కార్యక్రమంలో భాగంగా సోమ వారం ఆలయ ఆవరణలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి దంపతుల ఆధ్వర్యంలో అర్చకుల వేద మంత్రోచ్ఛరణల మధ్య సుదర్శన హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. హోమంలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిఎస్పీ శ్రీకాంత్ శివలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. స్థానికులు నాగ చండీశ్వర్ వరలక్ష్మి, సాయిచంద్ర శ్వేత దంపతులు,ఆలయ అధికారులు, సిబ్బంది, స్థానిక భక్తులు పాల్గొన్నారు.







## సిసి రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

*నకిరేకల్ 21 ప్రభాతవార్త*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపాలిటీ ఛైర్మెన్ చెవుగోని రజిత శ్రీనివాస్‌గౌడ్, స్థానిక కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, పన్నాల రాఘవరెడ్డి, భిక్షంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లింగాల వెంకన్న, రాజు, సైదులు గౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, శ్రీనివాస్, వగ్గిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కందికంటి అంజయ్యకు నివాళులర్పించిన దైద రవిందర్

*నకిరేకల్ 21 ప్రభాతవార్త*



నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన మాదిగ ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కంటికంటి అంజయ్య మాదిగ క్యాన్సర్ వ్యాధితో మృతి చెందడంతో వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి దహన సంస్కారాలకు 10 వేల రూపాయలు ఆర్థికసాయం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవిందర్. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఏతాకుల అంజయ్య, మాజీ ఎంపిటిసి ఇమ్మడపాక లక్ష్మి వెంకన్న, జిల్లా దాకయ్య, డీలర్ వెంకన్న, ఒంటెపాక వెంకన్న, మాచర్ల సుదర్శన్, అంతటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## లింగయ్య చిత్రపటానికి నివాళులు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త*



ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని బెండల్ పహాడ్ గ్రామానికి చెందిన కందాల లింగారెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం.సోమవారం లింగారెడ్డి నివాసంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# సాధారణ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ-2025 అవగాహన కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

# వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

సోమవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఆర్డీవోలు తదితరులతో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ-2025 ముందస్తు కార్యక్రమాలు, అనంతరం చేపట్టే కార్యక్రమాలు, ఓటరు అవగాహన కార్యక్రమాలపై హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వీటిపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించి అర్హులైన టీచర్లలందరూ ఓటరుగా నమోదయ్యేలా ఫారం-19 లో దరఖాస్తు చేయించాలని వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిష్కరించడంపై దృష్టి సారించాలని చెప్పారు. జిల్లాలో సుమారు 3500 నుండి 4000 మంది టీచర్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లుగా నమోదు కావాల్సి ఉందని ఈ విషయమై తక్షణమే తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంఈఓలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించాలని చెప్పారు. ఎంఈఓ ద్వారా అన్ని పాఠశాలల హెడ్మాస్టర్లతో ఆ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లు ఓటర్లుగా నమోదైన టీచర్ల వివరాలను సేకరించి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా చూడాలన్నారు. ఈ మొత్తం ప్రక్రియ ఈ నెల 26 లోపు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కలెక్టర్ చెప్పారు. సాధారణ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2025 ముందస్తు కార్యక్రమాలు, ఓటరు అవగాహన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారందరూ ఓటరుగా నమోదయ్యేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని ముఖ్యంగా ఎన్నికల సంఘం ద్వారా వచ్చిన కరపత్రాలు, గోడ పత్రికలు అన్నింటిని గ్రామపంచాయతీ స్థాయి వరకు వెళ్లేలా చూడాలని చెప్పారు. చునావ్ పాఠశాలలో భాగంగా జిల్లాలోని అన్ని ఇంటర్ కళాశాలలు., ఉన్నత పాఠశాలలో లిటరసీ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని చెప్పారు. అలాగే కళాశాలల్లో క్యాంపస్ అంబాసిడర్లను నియమించాలన్నారు. నియోజకవర్గాల స్వీప్ నోడల్ అధికారుల ద్వారా ఓటరు నమోదు ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై కార్యక్రమాలను నిర్వహించాలని చెప్పారు. అలాగే రెండు రోజుల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలపై జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా పరిషత్ సిఈఓ, స్వీప్ నోడల్ అధికారి ప్రేమ్‌కరణ్‌రెడ్డిని ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ఓటరు అవగాహన కార్యక్రమాలలో భాగంగా చునావ్ పాఠశాల, ఓటరు అవగాహన కోసం ర్యాలీలు, 2 కె రన్, మానవ హారాలు వంటివి నిర్వహించాలని ప్రత్యేకించి ఓటరు జాబితాపై వచ్చిన పారాలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులన్నిటిని పరిష్కరించాలని చెప్పారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ, చండూరు ఆర్డీవోలు శ్రీరాములు, సుబ్రమణ్యం, నల్గొండ ఇన్‌చార్జి ఆర్డీవో శ్రీదేవి, జిల్లా పరిషత్ సిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.




## విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో విఫలం

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం ఈర్ల రాహుల్ అధ్యక్షతన నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు అనేక సమస్యలతో కొట్టుమిట్లాడుతున్నారని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగ సమస్యల పట్ల విఫలమయ్యారని, పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను మూడు సంవత్సరాలుగా విడుదల చేయని కారణంగా విద్యార్థులే, యాజమాన్యాల కళాశాలల బందును చేసే పరిస్థితి తెలంగాణలో దాపరించిందని అన్నారు. స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు చదువుకు దూరమవుతున్న పరిస్థితి దాపురించిందని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ గురుకులాలు సంక్షేమ హాస్టల్ అద్దేలు చెల్లించడం లేదని గురుకుల తాళం వేసి నిరసన తెలిపిన పరిస్థితి ఉన్నదని, 8 నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో విద్యారంగ సమస్యలను ఎవరికి చెప్పాలో అర్థం కావడం లేదని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న 8వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు భవాని శంకర్, సతీష్, చింటూ పాల్గొన్నారు.




## లయన్ గుడిగంటల రాములుని సన్మానించిన డాక్టర్ చెన్న కిష్టయ్య

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

లయన్ క్లబ్ ఆఫ్ మీర్పేట్ హైదరాబాద్ నందు ఎమ్మెస్ రెడ్డి లైన్స్ హాస్పిటల్ గత 23 సంవత్సరాలుగా 70 వేలకుపైగా కంటి ఆపరేషన్లు ఐదు లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు చాటర్ నెంబర్ లయన్ గుడిగంటల రాములు తెలిపారు. ఈనెల 14వ తేదీన సిద్దిపేట జిల్లా నర్సాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి నలుగురు అమ్మాయిలకు ఎంబీబీఎస్ సీటు రావడంతో వారు తమ కూతుర్లను చదివించలేని స్థితిలో ఉన్నారని తెలుసుకున్న గుడి గంటల రాములు అక్కడికి వెళ్లి వారి చిన్న ఇద్దరి కుమార్తెలను ఐదు సంవత్సరాల ఖర్చు మొత్తం భరిస్తానని ఒప్పుకొని ఒక సంవత్సరానికి రూ.1,20,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తను వయస్సులో ఉన్నాను కాబట్టి తన తదనంతరం మిగతా నాలుగు సంవత్సరాలకు ఇట్టి చదువు బాధ్యతను తమ కుమారుడైన గుడి గంటల నవీన్ యూఎస్ఏకు ఫోన్ చేసి బాధ్యతను అప్పగించారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న లయన్ డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య ఆదివారం మీర్పేట్ లయన్స్ ఎమ్మెస్ రెడ్డి హాస్పిటల్‌లో గుడి గుంటల రాములుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్, కోశాధికారి నారాయణరావు, జిల్లా లయన్ కృష్ణ ప్రసాద్, లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు, చాటర్ మెంబర్స్, లైన్స్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పోలీస్ అమరవీరుల సంస్మరణ సభలో పాల్గొన్న ప్రభుత్వ విఫ్ బీర్ల

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో శ్రీరామ్



మెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. ఆ తర్వాత నిర్వహించిన సమావేశంలో పాల్గొని అమరవీరులకోసం మౌనం పాటించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శ్రీరామ్ మెస్ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్**

*మద్దిరాల, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*

రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మండంలోని గోరంట్ల గ్రామంలో పీఏసీఎస్ కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి మండల కేంద్రంతో పాటు పోలుమల్ల గ్రామంలో ఏపీఎం మైసయ్య ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అతి త్వరలోనే మిగిలిన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని రైతులు ఎవరు అధైర్యపడవద్దని బీఆర్ఎస్ మాటలను నమ్మవద్దని గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది బీఆర్ఎస్ ప్రభుత వ్వమేనని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. రైతులు దొడ్డురకం ధాన్యమును 17శాతం వచ్చే విధంగా కల్లాల వద్దనే ఆరబెట్టుకొని తీసుకరావాలని దొడ్డు రకానికి రూ.2320 ఏగ్రేడ్ ధాన్యానికి, బిగ్రేడ్ ధాన్యానికి రూ.2300 సన్నారకం 14శాతం వచ్చే విధంగా ఆరబెట్టాలని సన్నరకానికి రూ.500బోనస్ అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీవో వెంకన్న, సీస రమేష్, సీసీ నాగార్జున్‌రెడ్డి, ఏఈవోలు మనోహర్, అనూష, మాజీ ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర, వెంకన్న, రేతినేని శ్రీనివాస్, మోడం వెంకన్న, తీగల వెంకన్న, సంఘం బంధం అధ్యక్షురాలు, మహిళా సంఘం సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# గోల్డెన్ అవర్‌లో వైద్యం...రోగి సేఫ్..

*మిర్యాలగూడ, అక్టోబర్ 21 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఓ వ్యక్తికి బ్రెయిన్‌లో (చిన్నమెదడులో) బ్లడ్ క్లాటై తీవ్రమైన అస్వస్థతతో ప్రాణపాయ స్థితికిచేరగా ఓ మూడు ప్రైవేట్ అసుపత్రుల్లో జాయినయ్యేందుకు అర్ధరాత్రి వెళితే తిరస్కరించిన వేళ..అ పేషెంట్‌కు రిస్కుఅయితే పరిస్థితులు ఎలా ఉంటాయో తెలిసి కూడా..గోల్డెన్ అవర్‌లో ట్రీట్‌మెంట్ అందించి ప్రాణాలను కాపాడిన డాక్టర్‌నుపేషెంట్, కుటుంబ సభ్యులు, ఇతరులతో వచ్చి సన్మానించారు. వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ పట్టణంలోని అశోక్‌నగర్‌కు చెందిన రామచంద్రారెడ్డికి కొద్ది రోజుల క్రితం చిన్న మెదడలో రక్తం గడ్డకట్టి వాంతులు, ఇతర అనారోగ్యానికి గురయ్యాడు.ఈ క్రమంలో కుటుంబ సభ్యులు..స్థానికంగా మల్టీస్పెషాలిటీ అసుపత్రులకు తీసుక వెళ్లారు. షేషంట్ కండిషన్ గుర్తించినసదరు ప్రైవేట్ అసుపత్రులు ..తమకు ఎందుకు రిస్కు అని వదిలేసింద్రు..ఈ తరుణంలో పట్టణంలోని డాక్టర్స్ కాలనీలోగల అను మల్టీస్పెషాలిటీ ప్రైవేట్‌కు తీసుకొచ్చారు. దీంతో స్పందించిన డాక్టర్



బాలాజీ..అర్ధరాత్రి 2గంటల నుండి తెల్లవారుజామువరకు ..ట్రీట్‌మెంట్ చేసి క్యూర్ చేసింద్రు..వెంటనే కుటుంబ సభ్యులు అయనను హైద్రాబాద్‌లోని కార్పోరేట్ అసుపత్రికి తరలించిట్రీట్‌మెంట్ ఇప్పించారు. మొదటి రెండు గంటలో అందిన ట్రీట్‌మెంట్ కారణంగా, ప్రాణాలు దక్కినట్లు తెలిపారు. భర్త రామచంద్రారెడ్డితోకలిసి అయన భార్య సుజాతరెడ్డి తన భర్త ప్రాణాలను కాపాడిన డాక్టర్ బాలాజీని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎండి సలీమ్‌లుసన్మానించారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

*వేములపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త*

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. సోమవారంవేములపల్లి మండలం సల్కునూర్ పిఏసిఎస్‌లో నాబార్డు నిధులు రూ.25లక్షలతో నిర్మించిన గోదామును అయన ప్రారంభించారు.అనంతరం అయన మాట్లాడుతూ రైతులు పిఏసిఎస్ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని పెట్టుబడులను తగ్గించుకో వాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమ కొరకు అహర్నిశలు పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్‌నా యక్,పిఏ సిఎస్ చైర్మన్ స్పూరదర్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, బ్లాక్



కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, మండల పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు పుట్టల కురుపయ్య, దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, నగేష్,హరికృష్ణ, వల్లంపట్ల ప్రవీణ్, అంకెపాక రాజు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం బలోపేతానికి కృషి చేస్తా

## - ఐక్య వేదిక మీడియా కార్యదర్శిగా శ్రీనివాస్

*మిర్యాలగూడ, అక్టోబర్ 21 ప్రభాతవార్త*



పద్మశాలి, చేనేత సంస్థల పరిశ్రమ పరిరక్షణ కోసం తనవంతు కృషి చేస్తానని చేనేత ఐక్యవేదికమీడియా కార్యదర్శి రావిరాల శ్రీనివాస్ అనా న్నరు. సోమవారం స్థానికంగా అయన మాట్లాడుతూ తెలంగాణచేనేత ఐక య్యవేదిక రాష్ట్ర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. శ్రీనివాస్ నియామకంపట్ల మిర్యాలగూడ అధ్యక్షులు రాపోలు వెంకటేశ్వర్లు, కొంగరి నారాయణ, పున్న వెంకటేశ్వర్లు, వీరమోహన్, లక్ష్మినారాయణ,పుల్లయ్య, శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు అభినందనలు తెలిపారు.

# పవర్‌ప్లాంట్ నిర్వాసితులకు ఇండ్లు,

## ఉద్యోగాలు తొలి విడతలో 133

## -విద్యార్హతను బట్టి ప్రాధాన్యత..దరఖాస్తులకు వారం గడువు

## -సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ మాలెంపాటి

*మిర్యాలగూడ, అక్టోబర్ 21 ప్రభాతవార్త*



దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో నెలకొల్పిన యాదాద్రి పవర్‌ప్లాంట్ భూ నిర్వాసితులకు ఇండ్లు, ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయ ణ్‌అమిత్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ కార్యాలయంలో ఏర్పా టుచేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ పవర్‌ప్లాంట్ నిర్మాణానికి 169 మంది భూములు, ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఇప్పటికే పరిహారం అందజేశామన్నారు. నిబంధనల మేరకు బాధిత కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం కల్పించేప్రక్రియ చేపట్టామని, మొదటి విడతలో 133మందికి అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన వారు వారం రోజుల్లోదరఖాస్తులు సమరి ్పంచాలన్నారు. విద్యా అర్హతను బట్టి ప్రాధాన్యత ఇస్తామని, కుటుంబ సభ్యులందరూ అమోదంతో ఉద్యోగంచేయాల్సిన వ్యక్తి పేరును ప్రతిపాదిస్తూ అంగీకారపత్రంతో పాటు విద్యార్హతల ధ్రువీకరణ పత్రాలను ఈనెల 22 నుండి వారం రోజుల లోపు దామరచర్ల తహశీల్దార్‌కు అందజేయాలని తెలిపారు. అందోళన చెందాల్సిన అవసరం లేదని సబ్ కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో యాదాద్రిపవర్‌ప్లాంట్ ఈఈ జయరాంరెడ్డి, మిర్యాలగూడ, దామరచర్ల మండలాల తహశీల్దార్లు హరిబాబు, జవర్‌లాల్, కార్యాలయడిఏఓ శ్రీనివాస్‌శర్మలున్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

## -మిర్యాలగూడలో సిపిఎం జిల్లా మహాసలు

## -మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

*మిర్యాలగూడ, అక్టోబర్ 21 ప్రభాతవార్త*




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను తిప్పికొట్టేందుకు ఉద్యమాలు చేయాలని,ప్రజా ఉద్యమాలతోనే పార్టీ బలోపేతమవుతుందని, దాని కోసం కార్యకర్తలు కృషి చేయాలనిమి ర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక బృందావన్‌గార్డెన్‌లో సిపిఎం జిల్లా మహాసభల సన్నాహక సమావేశాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా అయన ఇంటింటి సిపిఎం ద్వారా జిల్లా మహాసభల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి రాజకీయంగా చైతన్యపర్చాలనిమాట్లాడుతూ ఉద్యమాలకు నిలయంగా మారిన జిల్లాలో ఎర్రజెండాకు పేద ప్రజలుఎప్పుడు అండగా ఉంటారన్నారు. డిసెంబర్ 3,4 తేదీల్లో మిర్యాలగూడలో జిల్లా 21వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సమస్యల కోసం చేసిన ప్రజా ఉద్యమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం తేవాలన్నారు. డిసెంబర్ 2న జిల్లామహాసభల సందర్భంగా పదివేల మందితో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాసభల విజయవంతంకోసం కార్యకర్తలు సైనికుల్లాగా చేయాలన్నారు. జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిసిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీరారెడ్డి, లక్ష్మినారాయణ, ప్రమీల, బండ శ్రీశైలం,సయ్యద్ హషం, నాగిరెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్‌నాయక్, అయూబ్, చౌగాని సీతారాములు,ఎండి అంజాద్, రామ్మూర్తి, ఎండి సలీం, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి కుర్రా సైదానాయక్,మండల కార్యదర్శులు,ప్రజా సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ వార్త

# ప్రతి కార్పెంటర్‌కు విశ్వకర్మ పథకాన్ని వర్తింపజేయాలి

## - బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనుంజయనాయుడు

*నేరేడుచర్ల అక్టోబర్ 21 ప్రభాతవార్త*



ప్రతి కార్పెంటర్‌కు ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకాన్ని వర్తింపజేయాలని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాల ధనుంజయనాయు డు కోరారు. సోమవారం నేరేడుచర్లలోని విశ్వబ్రాహ్మణ సంఘం సత్ర భవనంలో జరిగిన కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటి ఎన్నిక సమావేశంలో ముఖ ్య అతిధిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ అనేకమంది కారె ్పంటర్ వృత్తిలో జీవిస్తూ పేదరికంతో దుర్భర జీవితం గడుపుతున్నారని, వయోభారంతో కంటి చూపు సరిగా లేక సరిగ్గా పనిచేయలేక నానా అవస్థలు పడుతున్నారని, 50 సంవత్సరాలు నిండిన కార్పెంటర్‌కు నెలకు రూ.5 వేలు పింఛను అందించాలని, తెల్ల రేషన్ కార్డు మంజూరు చేసి నెలకు 30 కేజీల సన్న బియ్యం ఉచితంగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత ్వం కారె ్పంటర్‌కు వర్కింగ్ నిర్వహణకురూ.5 లక్షలు మంజూరు చేయాలని కోరారు. అనంతరం నూతన కమిటిని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా లంకెలపల్లి శంకరాచారి, ప్రధాన కార ్యదర్శిగా తుంగతుర్తి జానకి రామాచారి, కోశాధికారిగా సీలోజు సురేంద్రచారి, ఉపాధ్యక్షునిగా కాతోజు వెంకటాచారి, శ్రీపాద శ్రీనివాసాచారిలు ఎన్నికయా ్యరు. సమావేశానికి మల్లాచారి అధ్యక్షత వహించగా బి.సుందరయ్య, ఎ.వెంకటేశ్వర్లు, ఎస్.వెంకటేశ్వర్లు, జగన్నాధాచారి, సీతారాములు, సతీష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మల్లగూడెంలో పశువులకు టీకాలు

*రాజాపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త :*

పశుసంవర్ధకశాఖ రాజాపేట మండల పశు వైద్యశాల ఆధ్వర్యంలో సోమవారం మల్లగూడెం గ్రామంలో ఉచితంగా గేదెలు, ఆవులకు, దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో 132 ఆవులకు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లగూడెం గ్రామ పశుపోషకులు, రైతులు, జి. అశోక్, పశు వైద్య సహాయకులు, శ్రీకాంత్, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ బాలరాజు రెడ్డి పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు తాత్కాలిక అంతరాయం

## -మిర్యాలగూడ టౌన్-2 ఎఈ రవీందర్‌రెడ్డి

*మిర్యాలగూడ, అక్టోబర్ 21 ప్రభాతవార్త*

మిర్యాలగూడ టౌన్-2 పరిధిలో ఎఫ్‌సిఐ సబ్‌స్టేషన్ నుండి వచ్చే 11 కెవి హనుమాన్‌పేట పీడర్ కింద జాతీయ రహదారి టవర్లపై లైన్లు నిమిత్తం ఈనెల 22న(మంగళవారం) ఉదయ 7గంటల నుండి9గంటల వరకు అ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు టౌన్-2 ఏఈ ఎన్.రవీదర్‌రెడ్డి తెలిపారు.సోమవారం అయన మాట్లాడుతూ అ ఫీడర్ పరిధిలోని సాగర్‌రోడ్డు కుడివైపున గల ఎల్ఐసి అఫీస్ నుండి జీవిమాల్, చైన్నైషాపింగ్‌మాల్, సత్యకమల కాంప్లెక్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, రామాలయం ప్రాంతం వరకు విద్యుత్‌తాత్కాలికంగా నిలిపివేస్తున్నందున ప్రజలు గృహ వాణిజ్య వినియోగదారులు సంబంధిత అధికారులు సిబ్బందికి సహకరించాలన్నారు. వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన విద్యుత్ సేవలు అందించే లక్ష్యంతో తాముపని చేస్తామని, అందుకు అందరూ సహకరించాలన్నారు.

# కష్టపడి చదివి మెడిసిన్‌లో సీటు సాధించిన దంతాల అనూష

## దాతల సహాయంకోసం తప్పని ఎదురుచూపులు

*నూతనకల్,21అక్టోబర్,ప్రభాతవార్త:*

నిరుపేద కుటుంబంలో జన్మించి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి కష్టపడి చదవి సరస్వతి పుత్రికగా పేరు తెచ్చుకొని ఇటీవల విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో 433 మార్కులు సాధించి హైద్రాబాద్‌లోని నోవా మెడికల్ కాలేజీలో సీటు సంపాదించినా ఆమెకు గల కడు పేదరికంతో కళాశాలలో కట్టవలసిన ఫీజుకోసం దాతల సహాయార్థం ఎదురు చూడక తప్పడంలేదు.వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందదిన దంతాల యల్లయ్య ఉప్పలమ్మ దంపతులకు ముగ్గురు అమ్మాయిలు సంతానం కాగా, వారి రెండవ అమ్మాయి అనూష 1నుండి 10వ తరగతివరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రపహాడ్‌లో విద్యను అభ్యసించి ,ఇంటర్ గురుకుల బాలికల కళాశాల ఖమ్మంలో చదివి,నీట్ పరీక్షలకు హాజరై ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో మంచి ర్యాంకు సాధించడంతోపాటు హైద్రాబాద్‌లోని నోవా మెడికల్ కాలేజీలో సీటు సంపాదించింది. కాగా కాలేజీలో చెల్లించాల్సిన ఫీజ్ కట్టలేని పరిస్థితి అనూష



తల్లిదండ్రులది కావడంతో ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆమె చదువుకు కావల్సిన సహాయాన్ని అందించినట్లయితే ఎంబిబిఎస్ చదివి డాక్టర్ అయ్యి ఎంతోమంది రోగులకు పేదవారికి సేవ చేయాలనే ధృక్పథంతో ఉన్నట్లు చదువుకై సహాయం చేయాలని అనూష కోరుతుంది.కాగా ఈ నెల 25న ఫీజ్ చెల్లించి కాలేజీలో సర్టిఫికెట్‌లు అందించి రిపోర్టు చేయాలని ఆమె తెలిపారు.దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు.సహాయం చేయదలచినదాతలు 767839919 నెంబర్‌ను సంప్రదించాలని వారు కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలి

## పిఏసిఎస్ చైర్మన్ జయసుధ సుధాకర్‌రెడ్డి

*నూతనకల్,21అక్టోబర్,ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధరను కల్పించడంతోపాటు సన్నరకం వడ్లకు అదనంగా క్వింటాకు 500 రూపాయల చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందని ,నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తీగల



గిరిధర్‌రెడ్డి గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య,మండల కాంగ్రెస్ నాయకులు చురకంటి చంద్రారెడ్డి ,బద్దం ప్రశాంత్‌రెడ్డి, జటంగి గణేష్ ,తదితర కాంగ్రెస్‌పార్టీ నాయకులు,అధికారులు, రైతులు,పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ధర్నాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు

## -కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్

*రాజాపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త :*

బీఆర్ఎస్ చేసిన ధర్నాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ అన్నారు. సోమవారం రాజాపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సమయంలో 40 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్‌తో ప్రభుత్వం ఏర్పాటు చేసి ఎన్నో మాయమాటలు చెప్పి ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయలేదన్నారు. సాగునీరు తలాపున పెట్టుకొని మండలానికి తేలేని దుస్థితి దాపురించి ఉండగా, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సాగునీరు అందిస్తుంటే ప్రజలకు జరిగే మేలును చూసి ఓర్వలేక బీఆర్ఎస్ పార్టీ చెడగొట్టే వ్యవహారం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాకముందే ఆరు గ్యారెంటీలతో పాటు నిరుద్యోగ యువకులకు ప్రభుత్వం అనేక ఉద్యోగాలు ఇస్తుంటే బీఆర్ఎస్ పార్టీ జీర్ణించుకోవడ లేదని మహేందర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు ఇంజ నరేష్, మండల నాయకులు నమిల కేదారి గౌడ్,మాజీ మార్కెట్ డైరెక్టర్ బాలరాజ్, మండల మహిళా అధ్యక్షులు రేణుక, విజయలక్ష్మి, టౌన్ అధ్యక్షులు ఐరేని నవీన్‌కుమార్, మండల ఓబిసి అధ్యక్షుడు బొంత సుధాకర్, సీనియర్ నాయకులు చిన్ని సత్యనారాయణ, కళ్లెం పాడు, యాదగిరి, సుభాష్‌రెడ్డి, పోచయ్య, గ్రామ నాయకులు రాములు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కమిటీలా కాంగ్రెస్ కమిటీలా

*మోత్కూర్ ప్రభాతవార్త:*



ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామాలలో వార్డులలో మున్సిపాలిటీ పరిధిలో వేస్తున్న ఇందిరమ్మ కమిటీలలో పూర్తిగా కాంగ్రెస్ కమిటీలాగా ఉన్నదని, అన్ని పార్టీలను కలుపుకొని పోకుండా ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు జంగ శ్రీను విమర్శించారు. మోత్కూర్ 33వ జీవోను సరైన పద్ధతిలో అమలు చేయకుండా గ్రామాలలో వార్డులలో వారికి ఇష్టం వచ్చిన తలాలు ఇందిరమ్మ కమిటీలు వేసుకుంటున్నారని, ప్రభుత్వ అధికారులు నిశితంగా గమనించి ఇండ్ల కమిటీలలో అన్ని పార్టీల వారికి సముచితపైన స్థానం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఇ సోమలు, మాజీ సర్పంచ్ బయలు పిచ్చయ్య, ఓయు జేఏసీ నాయకులు మరి అనిల్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యం గౌడ్, పురుగుల మల్లయ్య, మహిళా నాయకురాలు దబ్బేటి శైలజ, మల్లమనిత క్రాంతి కుమార్ రెడ్డి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడిగా కాపర్తి సైమన్

*మోత్కూర్ ప్రభాతవార్త:*



తెలంగాణ క్రిస్టియన్ రైట్స్ ఆర్గనైజేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన పాస్టర్ కాపర్తి సైమన్ నియమాకవయ్యారు. సోమవారం మోత్కూర్‌లోని క్రైస్ట కల్వరి చర్చిలో నిర్వహించిన కార్య క్రమం లో జిల్లా అధ్యక్షుడిగా కాపర్తి సైమన్ జిల్లా ప్రధాన కారయ్యదర్శిగా కె.బాబును నియమిస్తూ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పీటర్ నియమాక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సైమన్ మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మండలాల్లో క్రిస్టియన్ రైట్స్ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం తరపున అందే అన్ని రకాల ప్రయోజనాలను క్రైస్తవులకు న్యాయబద్ధంగా అందే విధంగా ఈ కమిటీ కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా క్రిస్టియన్ రైట్స్ అధ్యక్షుడు కేలోతు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి దయాకర్, తుంగుర్తి నియోజకవర్గం అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, ప్రధాన కార్యదర్శి ప్రభు కుమార్, పాస్టర్ డేవిడ్, అబ్రహం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

*మఠంపల్లి అక్టోబర్ 21 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిట్యాల ఉపేందర్‌కు ఘన సన్మానం

*మోతె,21అక్టోబర్,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని నామవరం గ్రామానికి చెందిన కవి, ఉపాధ్యాయుడు చిట్యాల ఉపేందర్ ఏపిలోని పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెంలో ఈ నెల 19,20న నిర్వహించిన ప్రపంచ తెలుగు సాహితీ కళాజాత కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రపంచ రికార్డు స్థాపనే ధ్యేయంగా అంతర్జాతీయ శ్రీశ్రీకళావేదిక ఆధ్వర్యంలో ప్రపంచ తెలుగు సాహితీ కళాజాత కార్యక్రమంలో ఆయన పాల్గొని కవితాగానం చేసినందుకుగాను శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్,జాతీయ సమన్వయకర్త కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షులు ఈశ్వరి భూషణం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి వీరాచారి చేతులమీదుగా శాలువా ,మెమొంటో ,సర్టిఫికెట్ అందించి ఉపేందర్‌ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కవులు శివరాత్రి వెంకన్న, డా.జార్జ్ మదుగుల ,తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ శ్రేణులు

*మోతె,21అక్టోబర్,ప్రభాతవార్త:*

బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు దోసపాటి నరేష్ తండ్రి దోసపాటి లక్ష్మయ్య దశదిన కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్‌తోపాటు పిఆర్ఎంఈపి జిల్లా అధ్యక్షులు శ్రీధర్ నాయుడు,బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొని లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు ఇండ్ల కృష్ణ,ఉప్పల మధు యాదవ్, యూత్ అధ్యక్షులు జానిపాషా, బత్యం నవీన్, రామ్,మధు, సోషల్ మీడియా మండల అధ్యక్షులు బోర్ర సతీష్, కాంపాటి వెంకన్న, బానోతు దేవుల, బాలాజి ,గురిజాల మల్సూర్, నవీన్, వినోద్,పాల్గొన్నారు.



# క్వార్జ్‌మెన్‌పై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

<u>*వలిగొండ ప్రభాతవార్త:*</u>

మండలంలోని రెడ్లరేపాక గ్రామం పరిధిలో గల మణిగండ్ల గుట్ట కోసం భార్గవ మినరల్స్ ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్న క్వార్జ్‌మైన్‌పై సోమవారం అడిషనల్ కలెక్టర్ బెన్ షాలోమ్ కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సంగీత ఆధ్వర్యంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పర్యావరణ పరిరక్షణ వేత్తలు తమ అభిప్రాయాలు తెలియజేస్తుండగా క్వార్జ్‌మైన్ ఏర్పాటు చేసే ప్రాంతం తమ రెడ్ల రేపాక గ్రామం పరిధిలో ఉందని, తమకు తప్పుడు సమాచారం అందించి తమకు తెలియకుండా గుట్ట ప్రాంతంలో గ్రామస్తులు లేకుండా ప్రజాభిప్రాయాన్ని సేకరణ సరైంది కాని గ్రామస్తులు అక్కడికి చేరుకొని ప్రజాభిప్రాయ సేకరణ అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు గందరగోళం నెలకొనగా అధికారులు, పోలీసులు కలగజేసుకొని ప్రజాభిప్రాయ సేకరణ నిలిపివేశారు. క్వార్జ్ మైన్‌పై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ వద్ద



చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి, రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు, వలిగొండ ఎస్సై యుగంధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బెటాలియన్‌తో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాశం సత్తిరెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, మాద శంకర్ రెడ్డి, నోముల మల్లేష్ యాదవ్, దేశబోయిన సూర్యనారాయణతో పాటు వందలాది మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## కమిటీ చైర్మన్‌గా రేఖ బాబురావు

<u>*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*</u>

భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కనకుంట్ల రేఖ బాబురావు, వైస్ చైర్మన్, కమిటీ డైరెక్టర్లు సోమవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వంగా కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లెపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కిడి బాలయ్య, మాజీ ఎంపీటీసీ గడ్డమీది వీరస్వామి గౌడ్ పాల్గొని మాట్లాడుతూ.. బోల్లేపల్లి గ్రామానికి చెందిన ఒక సామాన్య కార్యకర్తకు ఇలాంటి గొప్ప అవకాశం రావడం చాలా సంతోషమని కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తను పార్టీ ఏ రోజైనా గుర్తించి న్యాయం చేస్తోంది అనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు. ఇంతటి అవకాశం దక్కినందుకు బొల్లేపల్లి



ప్రజల తరపున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల తరపున ఎమ్మెల్యేకికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోదా మల్లేశం గౌడ్, పంజాల సత్యనారాయణ, నాంపల్లి మల్లేశం, కృష్ణారెడ్డి, గుండు కృష్ణ, హరి శంకర్, మాద సత్యనారాయణ, అశోక్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు కొండల్, బాలస్వామి, ప్రభాకర్, లక్ష్మణ్, సురేష్, సందల మహేష్‌లు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన యెల్లంల సంజీవరెడ్డి

<u>*మోటకొండూర్ ప్రభాతవార్త:*</u>

మోటకొండూర్ మండలంలోని చాడలో ఇటీవల మృతి చెందిన పబ్బతి పెద్ద నర్సింహా రెడ్డి దశదిన కర్మలో యెల్లంల సంజీవరెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చామాపూర్‌లో పందుల యాదగిరి వృద్ధాప్యంతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల శ్రీనివాసు, బెజ్జంకి మహేందర్ రెడ్డి, పబ్బతి జయంత్ రెడ్డి, వనం శ్రీధర్, గుర్రాల పాండు, రాబోయిన మధు, గుర్రాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు పాడి గేదే మృతి

<u>*మోటకొండూర్ ప్రభాతవార్త:*</u>



మోటకొండూర్ పిడుగుపాటుకు పాడి గేదే మృతి చెందిన సంఘటన మండలంలోని చందేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఆదివారం రాత్రి బొట్ల ఐలుమలు తండ్రి మల్లయ్య అనే రైతు పాడి గెద పిడుగు పాటుకు గురై మృతి చెందగా గేదె విలువ సుమారు రూ.1,10,000 ఉంటుందని రైతు ఐలుమల్లు కన్నీరుమున్నీరయ్యారు. ప్రభుత్వం ఐలుమల్లును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

<u>*భువనగిరి రూరల్, ప్రభాతవార్త:*</u>



విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి చెందిన సంఘటన సోమవారం రామకృష్ణాపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన బండ కృష్ణ తన వ్యవ సాయ బావి వద్ద రోజులాగానే గడ్డి మేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ వైర్లు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. సుమారు రూ.80వేల నష్టం వాటిలిందని, ప్రభుత్వ అధికారులు ఆదుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా అమరవీరుల దినోత్సవం

<u>*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*</u>



దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదుల దాడుల్లో మృతిచెందిన ఎస్సైలు చాంద్‌పాషా, సిద్దయ్య, సిబ్బంది రాజా మోహినుద్దీన్, నాగరాజు, లింగయ్య, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సాల్మాన్‌రాజ్, సబ్ ఇన్స్‌పెక్టర్ కృష్ణయ్య, ఏఎస్సై సైదులు, తదితరులు ఉన్నారు.

## అయోడిన్ వాడకంపై అవగాహన

<u>*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*</u>

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ అయోడిన్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈస ందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ .. విద్యార్థుల్లో అయోడిన్ కొరత వల్ల సంబవించే సమస్యలను వివరించి నివారణ చర్యలను తెలియజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది అజీజ్, మమత, శిరీష, ప్రధానోపాధ్యాయులు చిత్రరంజన్, తదితరులు ఉన్నారు.



# యాద్రాద్రి భువనగిరి వార్త

## పిఆర్‌టియు సభ్యత్వం తీసుకున్న నూతన ఉపాధ్యాయులు



<u>*రాజాపేట, అక్టోబర్ 21ప్రభాతవార్త :*</u>

పిఆర్‌టియు టిఎస్ రాజాపేట మండల శాఖ ఆధ్వర్యంలో డీఎస్సీ 2024లో మండలానికి వచ్చిన నూతన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు సోమవారం పిఆర్‌టియు టిఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు కుంట్ల అమరేందర్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పరమేష్, శశికుమార్, పిఆర్‌టియు సంఘంలో సభ్యత్వం కల్పించారు. అనంతరం ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల శాఖ అధ్యక్షులు సంపతి సుబ్బరాజు, మండల ప్రధాన కార్యదర్శి గౌటే బాలరాజు, మండల బాధ్యులు పాత కోటి మధు, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో సత్యసాయి జన్మదిన వేడుకలు

### -99 పాటలతో భజన మాల

<u>*రాజాపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త :*</u>





సత్యసాయి బాబా జన్మదిన కార్యక్రమంలో భాగంగా సోమవారం రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీ సత్యసాయి సేవా సంస్థలు యువజన విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రత్యేక హారతి స్వామి వారికి అందజేశారు. తీర్థప్రసాద వితరణతో పాటు నారాయణ సేవ జరిపారు. రాజాపేట సత్యసాయి కన్వీనర్ ్యనా రాయణ, జిల్లా కన్వీనర్‌లక్ష్మయ్య, యువజన విభాగం కన్వీనర్ విజయ్‌కుమార్, రమ్య, జిల్లా సేవాదల్ కో ఆర్డినేటర్ పుసునాల సాయి కృష్ణ, డివిజన్ కోఆర్డినేటర్ పుసునాల రామచందర్, నమిల కన్వీనర్ నంగునూరు కృష్ణమూర్తి,బెజుగం రాజేశ్వర్, గాయత్రి శర్మ, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, ప్రవీణ్, సకినాల శ్రీనివాసులు, బాలకిషన్, గౌటే లక్ష్మణ్, రాజు, సత్యనారాయణ, సంతోష్, శ్రీనివాసులు, ఇమ్మడి నర్సింలు, సోమయ్య, బుడమ నిశాంత్, ఉప్పల శ్రీనివాసులు పాల్గొన్నారు.

## రాజాపేటలో మంచినీటి సహాయకుల శిక్షణ శిబిరం

<u>*రాజాపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త*</u>



రాజాపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం మంచినీటి సహాయకుల శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డిఈ అరుణకుమారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. నాగవేణి, మండల పంచాయతీ అధికారి ఆవుల కిషన్, మిషన్ భగీరథ ఏఈ వెంకటరమణ, గ్రామాల్లోని మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల రక్షణలో అమరులైన పోలీస్ త్యాగాలు మరువలేనివి

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 21 ప్రభాతవార్త*

దేశం కోసం, ప్రజలరక్షణ కోసం అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని శాంతి సంఘం అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌రావు, ఎస్ఐ జి.ముత్తయ్య లు అన్నారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం నియోజకవర్గ కేంద్రమైన హుజూర్‌నగర్ ప్రధాన రహదారిలో పోలీస్ సిబ్బంది ర్యా లీ నిర్వహించి అనంతరం శాంతి స్థూపం వద్ద ప్రజా రక్షణలో భాగంగా ప్రాణాలు విడిచిన అమర పోలీసులకు నివాళులర్పించి పోలీస్ ఫ్లాగ్ డే వేడుకలు నిర్వహి ంచారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ రేయనక పగలనక నిత్య ం ప్రజాసేవలో జీవితాలు గడిపే పోలీస్ సిబ్బంది కృషి గొప్పదని అన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణతోపాటు ప్రజాసేవ కోసం పనిచేసే పోలీసులకు ప్రజలు వెన్నంటి ఉంటూ సమాజంలో శాంతి కోసం సహకరించాలన్నారు. ఈ కార్యక్రమ ంలో ఏఎస్ఐ రమేష్, బలరాంరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కౌన్సిలర్ అమరబోయిన సతీష్, స్థానిక నాయకులు జక్కుల మల్లయ్య, పిఏసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్,



కోలపూడి యోహాన్, సైదామేస్త్రీ, తేజావత్ సైదులునాయక్, వెంకటేశ్వర్లు, దాసరి పున్నయ్య, హనీఫ్, బెల్ల ంకొండ శ్రీను, చప్పిడి సావిత్రి, చింతకాయల రాము, మేళ్లచెరువు ముక్కంటి, యూసుఫ్, హెడ్ కానిస్టేబుళ్లు హరినారాయణ, రాములు నాయక్ కానిస్టేబుళ్లు నాగే శ్వరరావు, వెంకన్న, కాశయ్య, శంభయ్య, నరేష్, శ్రీనివాస్, గ బ్రునాయక్, రవీందర్, శ్రీను, బాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నోముల వెంకటేశ్వర్లుకు ఉత్తమ టీచింగ్ ఎక్సలెన్స్ అవార్డు

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 21 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన చరిత్ర సహ ఆచార్యులు, తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నోముల వెంకటేశ్వర్లు హైద్రాబాద్‌లోనిశారద ఎడ్యుకేషనల్ సొసైటి సంస్థ 2024 ఉత్తమ టీచింగ్ ఎక్సలెన్స్ అవార్డును అందజేశారు. ప్రతి సంవత్సరం రాష్ట్రంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఇచ్చే అవార్డులో భాగంగా ఈ అవార్డును నోముల వెంకటేశ్వర్లుకు సంస్థ ప్రతినిధులు హైద్రాబాద్‌లోని బిర్లా ప్లానిటోరియంలోని భాస్కర్ ఆడిటోరియంలో అందజేశారు. డాక్ట ర్ నోముల వెంకటేశ్వర్లు కోదాడలోని కెఆర్‌ఆర్ కళాశాలలో చరిత్ర సహ ఆచార్యునిగా పనిచేసి ఇటీవల బదిలీలో హైద్రాబాద్‌లోని హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళా శాలకు బదిలీపై వెళ్లి విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ



ఉపాధ్యాయులు మృదుల, ప్రభాకర్, శారద ఎడ్యుకేషనల్ సొసైటి చైర్మన్ డాక్ట ర్ పట్నం కమలాకర్, హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్‌మోహన్‌రావు, నోముల వెంకటేశ్వర్లు తల్లిదండ్రులు నోముల సీతారామయ్య, కామేశ్వరమ్మ తదితరులు పాల్గొనగా ఉత్తమ అవార్డు పొందిన నోముల వెంకటేశ్వర్లును పలువురు అధ్యాపకులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, అవోపా, వర్తక సంఘం నాయకు లు, సే న్నహితులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# మహా రుద్రాభిషేకం పనులు ప్రారంభం

### - రుద్రాభిషేకం జరిగే స్థలంలో మహా శివలింగం ఏర్పాటు పనులు ప్రారంభం

*హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 21 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ ఆవరణలో ఈనెల 27న జరిగే మహా రుద్రాభిషేకం మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసే 8 అడుగుల మట్టి శివలింగం ఏర్పాటు, ఇతర పూజా కార్యక్రమాల పనుల కోసం సోమవారం అంకురార్పణ పూజలు నిర్వహణ కమిటి నాయకులు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకల జనుల లోక కళ్యాణం కోసం అంగరంగ వైభవంగా నాగ సాధువులచే నిర్వహించే మహా రుద్రాభిషేకం కార్యక్రమానికి ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తునతరలి రావాలని కోరారు. ఈ రుద్రాభిషేకానికి భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామని, 10 వేల



మందికి పైగా భక్తులు హాజరవుతారని భావిస్తున్నామన్నారు. పట్టణా నికి చెందిన ప్రతి ఒక ్కరు తమ బంధువులను, ఆత్మీయులను ఈ కార్యక్రమానికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటి సభ్యులు గజ్జి ప్ర భాకర్, పొలిశెట్టి నర్సింహారావు, ఒరుగంటి నాగేశ్వరరావు, గుండా శ్రీనివాస్, బోనాల నారాయణరావు, ఎడ్ల విజయ్, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, కీతా సుధాకర్, పల్ల వు పుల్లయ్య, ఆర్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల పాఠశాలలో కట్లపాము

### - భయభ్రాంతులకు గురైన విద్యార్థినిలు, టీచర్లు

### - పాఠశాల ఆవరణలో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని వినతి

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 21 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో గల బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం కట్లపాము రావడంతో కలకలం రేపింది. పాఠశాలకు చెందినవిద్యార్థినిలు పాఠశాలకు వచ్చి ఉదయం 11 గం.ల సమయంలో పాఠశాల గేమ్స్ పిరియడ్‌లో భాగంగా ఆడుకునేందుకు విద్యార్థినిలు పాఠశాల ఆవరణలో గల వేప చెట్టు కింద ఆటలు ఆడుతుండగా అకస్మాత్తుగా ఒక విద్యార్థినిపై చెట్టు మీద నుంచి కట్లపాము పడింది. ఈ సమయంలో విద్యార్థిని పక్కకు జరడంతో పాము పక్కన పడి ప్రాణాపాయం తప్పింది. అనుకోకుండా పాము కనపడటంతో భయభ్రాంతులకు గురైన విద్యార్థినిలు పిఈటి జనార్ధన్‌రెడ్డికి సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి కట్లపామును చంపడం జరిగింది. పాఠశాలలో పిచ్చి మొక్కలు, కంపచెట్లు బాగా పెరిగిపోయాయని దీని వల్ల పాఠశాలలో పాములు, ఇతర విష కీటకాలు రావడం మారిందని విద్యార్థులు ఆవేదన చెందు తున్నారు. ముఖ్యంగా పాఠశాల ఆవరణలో కొన్ని తరగతి గదులు శిధిలావస్థకు చేరుకున్నా వాటిని తొలగించకపోవడంతో క ూలిన పాత గదులు విష స ర్పాలకు, తేళ్లు ఇతర విష కీటకాలకు అవి నిల యంగా మా రాయి. బాలికల ఎ కావ డం,



ఇందులో బోధించే వా రంతా మహిళ ఉపాధ్యాయులు కావడంతో విష సర్పాల వల్ల అందరు భయ భ్రాంతులకు గు రవుతున్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు శిధిలావస్థలో ఉన్న తరగతి గదులను వెంటనే తొలగించాలని, మున్సిపల్ సిబ్బంది ద్వారా పాఠశాలలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని, విష సర్పాలు, కీటకాల బారి నుం డి తమ పిల్లలను కాపాడాలని విద్యార్థినిల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఘనంగా శ్రీసుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం

*మఠంపల్లి అక్టోబర్ 21 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీలక్ష్మినరసింహస్వామి దేవాలయంలో కొలువైన ఉన్న శివాలయంలో సుబ్రహ్మణ్యస్వామి వారి కల్యాణం సోమవారం దేవాలయ అ ర్చకులు కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయ ం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. స్వామివారి కళ్యాణాన్ని చూసేందుకు భక్తులు పెద్ద సం ఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొ న్నారు. శివాలయ అర్చ కులు మారుతి దుర్గా ప్ర సాద్, లక్ష్మిన రస ింహమూర్తి, నాగభూషణ ం స్వామి వారి కల్యాణ కార్యక్రమాన్ని శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ వార్త

# ఎస్‌టియు మేళ్లచెరువు మండల శాఖ అధ్యక్షునిగా నాగార్జున

*మేళ్లచెరువు అక్టోబర్ 21 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన మేళ్లచెరువులో సోమవారం జరిగిన ఎస్‌టియు మ ండల స్థాయి ఉపాధ్యాయుల సమా వేశంలో మేళ్లచెరువు మండల ఎస్‌ట ియు శాఖ అధ్యక్షునిగాసాయిలి నాగ ార్జున, ప్రధాన కార్యదర్శిగా కోటా సత ్యనారాయణ ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెలను, సమస్యలను పరిష్కరించేందుకు అన్ని విధాలుగా శ్రద్ద తీసుకుంటామని, ఉపాధ్యాయులందరికి మండలశాఖ అండగా ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగంటి నాగేశ్వరరావు, బంధం వెంకటేశ్వర్లు, రూప్లానాయక్, శ్రీనివాసరావు, ఒరుగంటి వాసవి, పూర్ణిమ, జానకితోపాటు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

*మేళ్లచెరువు అక్టోబర్ 21 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్ట కామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఏకాదశ మహాన్యాస పూర్వక రు ద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, సహస్రనామ అర్చనలు, పారాయణ ములు, పంచామృత అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామస్మరణ భజనలు, గుడి సేవ లు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవి ష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు ధర్మకర్తలు, ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు, అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

# 56 సంఘం శాఖలతో 8.50 లక్షల లీటర్ల పాల సేకరణ

*నేరేడుచర్ల అక్టోబర్ 21 ప్రభాతవార్త*



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 56 సంఘ డెయిరీల ద్వారా 8.50 లక్షల లీటర్ల పాల సేకరణ చేస్తున్నట్లు సంఘం డెయిరీ రీజనల్ మేనేజర్ ఆదినారాయణ తెలిపారు. ఆయన సోమవారం నేరేడుచర్లలో సంఘం పాలకేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ఈ పాలకేంద్రం ద్వారా నేరేడుచర్ల, దామరచర్ల, పాలకీడు, గరిడేపల్లి, మిర్యాలగూడ మండలాల రైతుల నుండి పాలను సేకరించనున్నట్లు తెలిపారు. తాము సేకరించిన పాల నుండి 60 రకాల పదార్థాలను తయారు చేయనున్నట్లు, వీటిలో 7 రకాల పాల ప్యాకెట్లను తయారు చేసి విక్రయించనున్నట్లు పేర్కొన్నారు. పాల నుండి కలాకండ్, దూద్‌పేడ్, బాసంతి, సబ్జాలసి తది తర పాలతో తయారు చేసే పదార్థాలను తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార ్యక్రమంలో మేనేజర్ ఎ.కళాశేఖర్‌రెడ్డి, వ్యాపారవేత్తలు రాచకొండ రామచంద్రరావు, రాచకొండ నాగమాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*తిరుమలగిరి 21 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని వెలిశాల, గుండెపురి గ్రామాలలో సెర్ఫ్ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ హరిప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని తాలు మట్టి పెల్లలు లేకుండా శుభ్రం చేసుకోని తేమ శాతం సన్న రకానికి 14 శాతం దొడ్డు రకం 17 శాతం ఎక్కువ ఉండకుండా ఆరబెట్లుకోని కేంద్రానికి తీసుకరావాలని చెప్పారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు ఏ గ్రేడ్ రూ.2320, బి గ్రేడ్ రూ.2300 చెల్లిస్తుందని చెప్పారు. దళారులకు రైతులు ధాన్యాన్ని విక్రయించకుండా ఐకెపి పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల వీరయ్య, దూపటి మల్లయ్య, మహిళ సమైక్య అధ్యక్షురాలు ఆలకుంట్ల ఉపేంద్ర, మాజీ జడ్పిటిసి పాలకుర్తి రాజయ్య, లింగయ్య, ఏపిఎం మధుసుదన్, ఏఓ నాగేశ్వరరావు, సిసిలు విజయలక్ష్మి, ఇద్దయ్య, వివోఏలు సరస్వతి, మాధవి, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*తుంగతుర్తి 21 ప్రభాతవార్త*

రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి, డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్‌విండో చైర్మెన్ గుడిపాటి సైదులు అన్నారు. సోమవారం వెలుగుపల్లి, అన్నారం గ్రామాలలో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజలను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకోవాలని అన్నారు. రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని కోరారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందని అన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2300 చెల్లించి కొనుగోలు చేస్తుందని అన్నారు. అలాగే సన్న వడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుందని అన్నారు. రైతులకు ధాన్యం కొనుగోలు సెంటర్లలో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు. రైతులు ఐకెపి సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు రవిందర్‌రెడ్డి, ఎం.డి.మజీద్, భిక్షంరెడ్డి, పులిగుజ్జ యాకయ్య, రామనర్సమ్మ, ఆర్ఐ రవిందర్‌రెడ్డి, సిఓ వందనం వెంకటేశ్వర్లు, యాదగిరి, మహేష్, ఉమేష్, రైతులు పాల్గొన్నారు.



# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరిగా వేయించాలి

*తుంగతుర్తి 21 ప్రభాతవార్త*

పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించి వ్యాధి బారిన పడకుండా కాపాడుకోవాలని పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి రైతు పశువులకు గడ్డితో పాటు ఆరోగ్య పరిరక్షణకు వైద్యుల సలహాలు పాటించి పశువులను సంరక్షించుకోవాలని సూచించారు. గ్రామంలో 93 పశువులకు టీకాలు వేయడం జరిగిందని అలాగే మంగళవారం, బుధవారం కూడా గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవి.ఎన్.రవికుమార్, గోపాలమిత్ర కుంచాల శ్రీనివాస్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



# మాల మహానాడు గ్రామ కమిటీ ఎన్నిక

*నాగారం 21 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశానుసారం తిరుమలగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు గంట లక్ష్మణ్, ఉపాధ్యక్షులు గంట సందీప్ తిరుమలగిరి మాల మహానాడు నాయకులు మద్దెల ప్రభుదాస్, గంట యాకుబ్‌ల ఆధ్వర్యంలో నాగారం మండలం ఫణిగిరి గ్రామ నూతన మాల మహానాడు కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షులు గోరెంట్ల సామెల్, ఉపాధ్యక్షులు యాట ప్రకాష్, ప్రధాన కార్యదర్శి ఇటుక ప్రసాద్, కార్యదర్శి కర్నే అఖిల్, కోశాధికారి కడారి మల్లయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులు మరియు మాల మహానాడు నాయకులు చిలుకూరి జయరాజు, సామెల్, పెరుమళ్ల జాన్‌వెస్లి, సి.హెచ్.సామెల్, చిరంజీవి, వెంకన్న, ముదిగొండ జయరాజు, గొడిశాల అనిల్, కడారి అబ్రహం, పెరుమల్ల సురేష్, నీరుడు స్వామి దాస్, భాషమల్లె యాకోబ్, యాట భాస్కర్, దిలీప్, వెంకన్న, శేఖర్, చరణ్, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.



# సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని రద్దు చేయొద్దు

*మోత్కూర్ ప్రభాతవార్త:*



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో గత 41 సంవత్సరాలుగా సబ్ రిజిస్టర్ కార్యాలయం కొనసాగుతుందని మోత్కూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ ఆలోచన విరమించుకోవాలని విద్యార్థి సంఘాల రాజకీయ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ.. గత 40 సంవత్సరాలుగా సబ్ రిజిస్టర్ కార్యాలయం ద్వారా ఎంతగానో ఉపయోగపడుతుందని ధరణి రావడం తగ్గడం సబ్ రిజిస్టర్ కార్యాలయను ఆదాయం తగ్గవచ్చు కానీ ఈ ప్రాంతం నుండి కార్యాలయాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాలు వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పంజాల శ్రీనివాస్ గౌడ్, కోమటి అనిల్, జంపాల సాయి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం పోరాట ఫలితమే బునాదిగాని కాల్వకు నిధుల మంజూరు

*మోత్కూర్ ప్రభాతవార్త:*




సీపీఎం పార్టీ దశాబ్దాల పోరాట ఫలితంగానే బునాదిగాని కాల్వకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి అన్నారు. మోత్కూర్‌లో పత్రికా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ.. బునాదిగాని కాల్వ పూర్తిచేసి సాగునీరు అందించాలని, సీపీఎం పార్టీ దశబ్దాలకాలంగా, అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు పసునూరి చంద్రారెడ్డి, దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, కురిమేటి యాదయ్య, మెతుకు అంజయ్య పాల్గొన్నారు.




# డిఎం అండ్ హెచ్ఓ ఆకస్మిక తనిఖీ

*నాగారం 21 ప్రభాతవార్త*



నాగారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం సూర్యాపేట జిల్లా డిఎం అండ్ హెచ్ఓ కోటాచలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి మెడిసిన్ వివరాలను రికార్డులో పొందుపరచాలని సూచించారు. ల్యాబ్‌లో మలేరియా డెంగ్యూ హెచ్ఐవి హెచ్‌బి ఎస్ఏ కిట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని సమయపాలన పాటించాలని లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట డాక్టర్ హర్షవర్ధన్, సిహెచ్ఓ బిచ్చునాయక్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వడ్లకు భారీగా రేటు

*తిరుమలగిరి 21 ప్రభాతవార్త*



తిరుమలగిరి మార్కెట్ యార్డులో సోమవారం నాడు ధాన్యానికి మద్దతు ధర కంటే ఎక్కువ రైతుకు రేటు పలికింది. సన్న రకానికి క్వింటాకు గరిష్టంగా 3089 రూపాయల ధర పలికింది. కనిష్టంగా 2160 రూపాయలు వచ్చిందని మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ తెలిపారు. తిరుమలగిరి మార్కెట్ యార్డులో స్వీపర్లు, హమాలీలు, దడువాయిలు రైతుల నుండి ధాన్యం ఏలాంటి దానాలు తీసుకోకూడదని అలా ఎవరైనా అడిగినట్లయితే కార్యాలయానికి వచ్చి తమని సంప్రదించాలని ఆయన తెలిపారు. స్వీపర్లు. హమాలీలు, దడువాయిలు ఎవరైనా రైతుల వద్ద నుండి దానాలు ధాన్యం తీసుకున్నట్లయితే అట్టి కమిషన్‌పై చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

# గ్రామపంచాయతీ మంచినీటి సహాయకులకు శిక్షణ తరగతులు

*తుంగతుర్తి 21 ప్రభాతవార్త*

తుంగతుర్తి, నాగారం మండలాల గ్రామపంచాయతీ మంచినీటి సహాయకులకు తుంగతుర్తి మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో సోమవారం శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అజయ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీలో తాగునీటి సరఫరాలో ఏలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామపంచాయతీ సహాయకులకు సూచించారు. చేతి పంపుల నీటి నిర్ధారణ పరిశీలించే విధానము క్లోరినేషన్ గురించి నాలుగు రోజుల పాటు గ్రామపంచాయతీ సహాయకులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈరోజు మంచినీటి నిర్ధారణ పరిశీలించే విధానం క్లోరినేషన్ గురించి వివరించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు జాన్‌ఫ్రైడ్, చందన, అశోక్, నవీన్, శ్రీధర్, మంచినీటి సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దిష్టిబొమ్మ దగ్ధం

*కోదాడ టౌన్,ప్రభాతవార్త:*

సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ తల్లి విగ్రహాన్ని దగ్ధం చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నిందితులకు ఆశ్రయం ఇచ్చిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న వారిపై ప్రభుత్వం లాఠీ ఛార్జ్ చేయటాన్ని నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను స్థానికరంగా నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను స్థానికరంగా థియేటర్ వద్ద దగ్ధం



చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బజరంగదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.వెంకట్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు కే.ఉపేందర్, పట్టణ అధ్యక్షులు విజయ్, నాయకులు సురేష్, అశోక్, వెంకట్ నారాయణ, బి.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల రూరల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని నేరడ, ఎలికట్ట గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే పీఏసీఎస్ ఛైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్‌తో కలిసి సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ. 2320 సాధారణ రకానికి రూ. 2300 సన్నరకానికి బోనస్ క్వింటాలుకు రూ. 500లను కలిపి రైతుకు చెల్లిస్తురదన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని,



కొనుగోలులో జాప్యం జరగకుండా జాగ్రత్తలు పాటించాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా చూసుకోని బాధ్యత అధికారులదేనని, ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ కూడా ఉండాలన్నారు. రైతులకు ఏకకాలంలో రూ. 2లక్షలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలిమినేడు పీఏసీఎస్ ఏనుగు రఘుమారెడ్డి, చిట్యాల మున్సిపల్ ఛైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయం మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పోకల దేవదాసు, పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, నాయకులు దుబ్బాక అమరేందర్ రెడ్డి, జడల చిన్న మల్లయ్య సుర్కంటి సత్తిరెడ్డి, సిలివేరు శేఖర్, గోలి గణేష్, సంఘం డైరెక్టర్లు అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త*



మండలంలోని చిప్పలపల్లి, బాజకుంట, బెండల్‌పహాడ్ గ్రామాలలో పిఎసిఎస్, ఐకెపిల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం మండల తహశిల్దార్ వెంకటేశ్వర్లుతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రల సేవలను సద్వినియోగ పరుచుకుని దళారుల చేతుల్లో మోసపోకుండా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, బండ సాగర్ రెడ్డి, వడెడ భూపాల్ రెడ్డి, సట్టు సత్తయ్య, భరత్, నర్సింహ్మా, అచ్చాలు, శ్యాంసుందర్ రెడ్డి తదితులు పాల్గొన్నారు.



# నరేంద్రమోడికి ప్రతి ఒక్క భారతీయుడు మద్దతు ఇవ్వాలి

..లాలు నాయక్

**చింతపల్లి,21అక్టోబర్,ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడికి మద్దతుగా ప్రతి ఒక్క భారతీయుడు నిలవాలని బిజెపికి మద్దతుగా సభ్యత్వ నమోదు తీసుకోవాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలునాయక్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అధ్యక్షతన సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమ కేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడుతూ నరేంద్రమోడికి మద్దతుగా భారతీయ జనతా పార్టీలో చేరాలనుకునేవారికి ప్రతి మండల కేంద్రాలలో కూడా ప్రజలకు అందుబాటులో బిజెపి నమోదు స్టాల్ పేరుతో సభ్యత్వ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమానికి కేవలం మూడు రోజులు మాత్రమే ఉన్నదని, ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో అత్యధిక సభ్యత్వ నమోదు చేయాలని కార్యకర్తలకు సూచించారు. దేశాన్ని ముక్కలుగా విభజించాలని కొన్ని శక్తులు చూస్తున్నాయని అవి గమనించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, నరేంద్రమోదికి మద్దతు ఇచ్చి అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ఉంద



న్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాథధ్యక్షులు వానం నరేందర్‌రెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి వెన్నం శేఖర్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కుంభం శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు కనిగిరి గోవర్ధన్, బిజెవైఎం మండల అధ్యక్షులు కుందేల శ్రీశైలంయాదవ్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జ అభినవ్‌గౌడ్, బూతు అధ్యక్షులు మోర వెంకటరమణ, మొగిలమోని రవి ,పాలకూర రాజు, గడ్డి మహేందర్, మేకల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# అమృతయ్య మృతదేహానికి సీపీఎం నాయకులు నివాళి

*చిట్యాల రూరల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన అక్కెనపల్లి అమృతయ్య (66) అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం సీపీఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి అమృతయ్య మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి జోహార్లు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని ప్రకటించారు. నివాళులర్పించిన వారిలో సిపీఎం మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు రాచకొండ శ్యాంసుందర్, ఐతరాజు నర్సింహా, బూరుగు శ్రీను, కొంపల్లి రమేష్, గోపి, బిక్షం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేడిసాయమ్మ కుటుంబానికి నగదు అందజేత

*చిట్యాల రూరల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన మేడి సాయమ్మ అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం ఆమె కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు కాంగ్రెస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ గౌడ్ హాజరై సాయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వవీరేశం ఆదేశాల మేరకు రూ. 5 వేలు నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, మాజీ దేశబోయిన మల్లమ్మ పాపయ్య నాయకులు, టేకుల అంజిరెడ్డి, మేడి వరలక్ష్మి మల్లేష్, కాటం సత్తయ్య, మామిడి శ్రీరాములు, మేడి అచ్చమ్మ, కూరాకుల సురేష్, చింతకింది వెంకటేష్, అంశల శ్రవణ్ కుమార్, కొరవని చెన్నయ్య, చిరగోని శ్రీశైలం, జంజరాల మలన్లయ్య, మంకాల శ్రీను, నందిపాటి యాదయ్య, దొండ యాదయ్య, గొలి నరేష్, గోలి అరవింద్, ఆరూరి శి, బైకానీ స్వామి యాదవ్ పాల్గొన్నారు.

# ఫీజు చెల్లింపు గడువు పెంపు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త*

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని డిగ్రీ కళాశాలల్లో ఒకటి, మూడు, ఐదు సెమిస్టర్ల ఫజు చెల్లింపునకు చివరి తేదీని ఈ నెల 28 వరకు పొడిగించారు. అపరాధ రుసుముతో అక్టోబర్ 30 వరకు ఫీజులు చెల్లించవచ్చని సిఓఈ డా॥ఉపేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజావానికి ఒక్క దరఖాస్తు

**ప్రభాతవార్త, చిట్యాల అక్టోబర్ 21** మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమములో ఒకే ఒక్క దరఖాస్తు మాత్రమే వచ్చిందని స్థానిక ఎంపిడిఓ జయలక్ష్మి తెలిపారు. రెవెన్యూ శాఖకు సంబంధించి వచ్చి ఒక్క దరఖాస్తును వెంటనే ఆన్‌లైన్లో నమోదు చేసినట్లు ఆమె తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాల అధ్యయనానికి నల్గొండ జిల్లా చక్కని వేదిక

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త**

జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై అధ్యయనం నిమిత్తం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ద్వారా జిల్లాకు కేలాయించబడిన 21 మంది ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సర్వీసెస్ ప్రొబెషనరీ అధికారుల బృందం సోమవారం జిల్లా కేంద్రానికి వచ్చి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా వివరాలను తెలియజేస్తూ తెలంగాణలోనే నల్గొండ జిల్లా పెద్దదని, 33 మండలాలు, 4 రెవెన్యూ డివిజన్లతో ఏర్పాటైందని జిల్లాలో వ్యవసాయం ప్రధాన జీవనాధారమని జిల్లాలో అన్ని ప్రభుత్వ అభివృద్ధి. సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని వీటన్నిటిని అధ్యయనం చేసేందుకు మారుమూల గ్రామీణ ప్రాంతాలతో పాటు మున్సిపల్ పట్టణ ప్రాంతాలు జిల్లాలో ఉన్నందున సెంట్రల్ సివిల్ సర్వీసెస్ ప్రొబెషనరీ అధికారుల బృందానికి ఇది చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు. సెంట్రల్ సర్వీసెస్ అధికారుల బృందం అధ్యయనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ దిశ నిర్ధేశం ప్రకారం గ్రామాలలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అధ్యయనం చేయవచ్చని తెలిపారు. ముఖ్యంగా ఇక్కడి ప్రజల జీవన విధానం, సామాజిక, ఆర్థిక పరిస్థితులు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఇతర ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు, రైతు వేదికలు తదితర అన్ని పథకాలను అధ్యయనం చేసే అవకాశాలు ఉన్నాయని వారం రోజులచ పాటు నిర్వహించనున్న ఈ అధ్యయనానికి జిల్లా యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలను అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, ఉద్యాన శాఖ అధికారి సాయిబాబాలు వ్యవసాయ, ఉద్యాన అంశాలకు సంబంధించిన విషయాలపై వివరించారు. కాగా ఈ అధికారుల బృందంలో ఐఎఎస్, ఐపిఎస్, పోస్టల్ తదితర అధికారులు సైతం ఉన్నారు. వీరు ఈ నెల 21 నుండి 24 వరకు జిల్లాలోని పిఏ పల్లి మండలం రంగారెడ్డిగూడెం, చింతపల్లి మండలం జర్పుల తండా, దేవరకొండ మండలం కర్నాటిపల్లి, కొండమల్లేపల్లి మండలం ఇస్లావత్ తండా గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై అధ్యయనం చేయనున్నారు. 25న సంబంధిత మండలంలోని మేజర్ గ్రామపంచాయతీలో అధ్యయనం చేసిన తర్వాత 26, 27 తేదిలలో దేవరకొండ, నాగార్జునసాగర్ మున్సిపాలిటీలలో అధ్యయనం చేయనున్నారు. అనంతరం 28వ తేది నల్గొండ జిల్లా కేంద్రంలో మరోసారి జిల్లా కలెక్టర్‌ను కలిసి వారి అధ్యయనం అనుభవాలను వివరించనున్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ జి.కోటేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ తదితరులు ఉన్నారు.





# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని

### ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన చోట తక్షణమే కొనుగోళ్లు ప్రారంభించాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త**

మున్సిపల్ గ్రామ ప్రాంతాలలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజావాణి ఫిర్యాదులు జాప్యం లేకుండా పరిష్కరించాలని చెప్పారు. ఈ సోమవారం (63) ఫిర్యాదులు రాగా సాధ్యమైనంత వరకు వాటిని జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులను తన దగ్గరకు పిలిపించుకోని అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. మరికొన్నిటి పరిష్కారంపై ఫిర్యాదుదారులకు స్పష్టతనిచ్చారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన చోట ధాన్యాన్ని, పత్తిని కొనుగోలు చేయడం వెంటనే ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. సామాజిక, ఆర్థిక సర్వేకు ఎన్యుమరేటర్లను వెంటనే గుర్తించాలని ఆదేశించారు. ఈ అన్ని అంశాలపై మరోసారి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారులు వారి మండలాల్లో తనిఖీ నిర్వహించాలని చెప్పారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా అధికారులు ఉన్నారు.

# పదిరోజుల్లో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులోకి నీళ్లు

### కాలువల కోసం నిధులు మంజూరు

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**నల్లగొండ, అక్టోబర్ 21, ప్రభాతవార్త :**

రాబోయే 10 రోజుల్లో బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టులో నీళ్లు నింపనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అలాగే కాలువల ద్వారా చెరువులు నింపేందుకుగాను ప్రభుత్వం ద్వారా కాలువల కోసం నిధులు మంజూరు చేయించినట్లు మంత్రి వెల్లడించారు. సోమవారం ఆయన నల్గొండ జిల్లా, నల్గొండ గ్రామీణ మండలం ఖాజీరామారంలో 20 లక్షల రూపాయల ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అంతేకాక గ్రామంలో నిర్మించనున్న ఎల్లమ్మ దేవాలయానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గతంలో ఖాజీరామారం గ్రామానికి బిటి రహదారి వేయించారని, సబ్‌స్టేషన్ నిర్మించామని ఇటీవల డి 39 కాలువను ప్రత్యేకంగా మిషన్లు ఏర్పాటు చేసి శుభ్రం చేయించినట్లు చెప్తారు. ఖాజీరామారం గ్రామంలో గత పదది సంవత్సరాల్లో ఒక ఇల్లు కూడా కట్టలేదని మంత్రి పేర్కొంటూ ఖాజీరామారం గ్రామానికి 50 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కోటీ రూపాయలతో పావురాల గూడెంకు రహదారి మంజూరు చేయడం జరిగిందని, పంచాయతీ రాజ్ రోడ్లకు పంచాయితీరాజ్ మంత్రితో మాట్లాడి 15 రోట్ల రూపాయలు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. కాజీ రామారం పాఠశాలకు నెలరోజుల్లో మరమ్మత్తులు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఖాజీరామారం పాఠశాలను మోడల్ పాఠశాలగా తీర్చి దిద్దుతామని చెప్పారు. గ్రామానికి అంబేద్కర్ విగ్రహాన్ని మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. గ్రామ మాజీ సర్పంచ్ షబ్బీర్ బాబా మాట్లాడుతూ గ్రామానికి రోడ్డుతో పాటు, ఎస్‌సి కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని, గ్రామంలోని ఇళ్ళపై 11 కేవీ సబ్ స్టేషన్ వైర్లు పోతున్నందున వాటిని మార్చాలని, విద్యుత్తు బ్రేకర్ మంజూరు చేయాలని కోరారు. నల్గొండ ఇన్చార్జి ఆర్డీవో శ్రీదేవి, జిల్లా పంచాయితీ అధికారి మురళి, ఆర్ అండ్ బి ఎస్ ఈ సత్యనారాయణ రెడ్డి, అర్ డబ్ల్యూ ఎస్ఎస్ ఈ వెంకటేశ్వర్లు మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్‌రెడ్డి నల్గొండ మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి మార్కెట్ కమిటి ఛైర్మన్ జూకురి రమేష్, మాజీ ఎంపిపి నారాయణరెడ్డి, గ్రామ ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ప్రజావాణిలో 94 దరఖాస్తులు

# ఆర్జీలను వెంటనే పరిష్కరించాలి

### ధాన్యం కొనుగోలు కేంద్రాలు పర్యవేక్షించాలి

### కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవర్

**ప్రభాతవార్త, సూర్యాపేట :**

ప్రజావాణిలో వచ్చే అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ పాల్గొని ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఇబ్బంది పడకుండా సాధ్యమైనంత త్వరగా ప్రజావాణి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మండలాలకి కేటాయించిన ప్రత్యేక అధికారులు తమ మండలంలో కొనుగోలు కేంద్రాలను నిరంతరం ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఆశ కార్యకర్తలు రోజువారి కార్యక్రమ వివరాలను నమోదు చేసుకొనుటకు ఆశ కార్యకర్త దినచర్య రికార్డులను కలెక్టర్ ఆశ కార్యకర్తలకు అందజేశారు. అనంతరం మోతేకి చెందిన రేణుక, గుర్కచర్లకి చెందిన నర్సయ్య, చంద్రయ్య, చివ్వెంల మండలం ఖాదర్‌లకి వికలాంగుల ట్రై సైకిళ్లు పంపిణి చేశారు. నేటి ప్రజావాణిలో భూసమస్యలకి సంబంధించి 37 దరఖాస్తులు, డిఆర్‌డిఎ 25, పంచాయతీ రాజ్ శాఖకి సంబంధించి 7 దరఖాస్తులు, జిల్లా సంక్షేమ శాఖకి సంబందించి 5 దరఖాస్తులు, ఇతర శాఖలకి సంబంధించి 20 దరఖాస్తులు మొత్తం 94 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ కిషన్, డిపిఓ నారాయణరెడ్డి, డిఎఓ శ్రీధర్ రెడ్డి, డియంహెచ్ఓ కోటాచలం, డిడబ్ల్యూఓ నరసింహ రావు, సంక్షేమ అధికారులు శంకర్, లత, అనసూయ, జగదీశ్వర్ రెడ్డి, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపరింటెండెంట్‌లు పద్మారావు, సాయి గౌడ్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వార్థం లేకుండా సమాజం కోసం ప్రాణాలర్పించడానికైనా వెనకాడని సేవకులు

### మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ అక్టోబర్ 21, ప్రభాతవార్త :**

సమాజాన్ని శాంతియుతంగా ఉంచడంలో పోలీసుల పాత్ర మరువలేనిదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఏ స్వార్థం లేకుండా సమాజం కోసం ప్రాణాలర్పించడానికైనా వెనకాడని సేవకుడు పోలీసు అని ఆయన కొనియాడారు. సోమవారం నల్గొండ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన పోలీసు అమర వీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లాగ్‌డే) దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం, సమాజ సేవకోసం అమరులైన ప్రతి పోలీసు కుటుంబానికి తన సానుభూతిని తెలియజేశారు. పోలీసులు వారి జీవితాలను పణంగా పెట్టి ప్రజలకు రక్షణ కల్పిస్తారని, పోలీసు స్టేషన్ అంటే భయపెట్టే కేంద్రం కాదని, బాధలను తీర్చే కేంద్రమని మంత్రి అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ఎందరో పోలీసులు వారి ప్రాణాలను సైతం ఫణంగా పెట్టారని, నల్గొండ జిల్లాలో సుమారు 15 మంది పోలీసులు అమరులైనారని వారి కుటుంబాలకు తాను అండగా ఉంటానని, అమరులైన పోలీసు కుటుంబాలకు సహాయం చేయడం విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి తగువిధంగా ఆదుకుంటామన్నారు. అంతేకాక కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అమరుల పోలీస్ కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంత్రి ప్రకటించారు. అంతేకాక వారి పిల్లల ఉన్నత చదువులకు, ఖర్చులకు సైతం అండగా ఉంటానని తెలిపారు. అమరులైన పోలీసుల ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు. సమాజంలో ప్రతి ఒక్కరు పోలీసులను గౌరించాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ దేశ సేవలో నరపజల రక్షణకై శాంతి భద్రతలు కాపాడడంలో ప్రాణాలర్పించిన పోలీసులను స్మరిస్తూ వారికి నివాళులర్పించి వారి కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. విధి నిర్వహణలో అమరులైన ఎపోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, మునస్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, అదనపు ఎస్పీ రాములు నాయక్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటీసి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ జూకూంరి రమేష్, డీఎస్పీలు, పోలీసు అధికారులు, పోలీసు అధికారుల సంఘం నాయకులు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిదులు, పోలీసు అమరవీరుల కుటుంబాల సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విధినిర్వహణలో అమరులైన 15 మంది పోలీసు కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా మంత్రి ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు.

# ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే మందుల సామెల్

**తిరుమలగిరి 21 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క ఇచ్చి శాలువాలతో సన్మానించారు. తుంగతుర్తి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఇండస్ట్రీయల్ పార్క్ జూనియర్ కాలేజీ, చెక్ డ్యామ్‌ల నిర్మాణం. బిక్కేరు వాగుకు గోదావరి జల్చాలు తీసుకవచ్చి నియోజకవర్గానికి పలు అభివృద్ధి పనులకు కృషి చేసినందుకు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను ప్రశంసిస్తూ అభినందించిన ముఖ్యమంత్రి, మంత్రి శ్రీధర్‌బాబు.

# చెరువులోకి నీరు చేరేదెలా

**..వార్త కథనానికి స్పందించిన అధికారులు**

**..ఫీడర్ ఛానల్స్‌కు అడ్డుగా ఉన్న చెత్త తొలగింపు**

**..హర్షం వ్యక్తం చేసిన రైతులు**

*చింతపల్లి,21అక్టోబర్,ప్రభాతవార్త:*



చింతపల్లి మండల కేంద్రంలోని చెరువులకు నీరు అందించే ఫీడర్ ఛానల్‌లకు కొందరు తమ స్వార్థం కొరకు కట్టలు ఏర్పాటు చేసి వలలు కట్టడంవతో చెరువులోకి నీరు చేరేదెలా అని ఆయకట్టు రైతులు బెంబేలెత్తి పోతున్నారని దాంతో ఆయకట్టు రైతులు 600ఎకరాలకు నీరు అందించే చిన్న చెరువు ,పెద్ద చెరువులకు నీరు రాకుండా పోతుందని రైతులు వాపోతున్నారని సోమవారం వార్త శీర్షికలో " చెరువులోకి నీరు చేరేదెలా" అనే కథనానికి ఇరిగేషన్ ఏఈఈ శ్రీనివాస్ స్పందించారు. వెంటనే తన సిబ్బందిని పంపి ఫీడర్ ఛానల్స్‌కు అడ్డుగా ఉన్న కంపచెట్లను, చెత్తను తొలగించారు. అడ్డుగా వేసిన వలను కూడా తీయిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలకు మరోసారి ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

# 23న హుండీ లెక్కింపు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త*

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు స్వామి, అమ్మవార్లకు సమర్పించిన కానుకల హుండీలను ఈ నెల 23న స్వామి వారి మహామండపంలో లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ఏర్పాటు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో కాలువ నుండి చెరువులోకి వెళ్లే డిస్ట్రిబ్యూటర్ పాయింటును కాంగ్రెస్ నాయకులు సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాలా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరిక మేరకు ఈ చర్య వలన సుమారు యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురం, సైదాపురం, మాసాయిపేట, మైలార్ గూడెం, రామాజీపేట, తాళ్ల గూడెం గ్రామాల వరకు చెరువులు నింపే అవకాశం ఉన్నందుకు ఈ డిస్ట్రిబ్యూషన్ పాయింట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు రాజారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సహాయకులకు శిక్షణ శిభిరం

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట మండల కార్యాలయంలో గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. మిషన్ భగీరధ శాఖ ద్వారా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నందు పనిచేయుచున్న వాటర్ మ్యాన్ అందరికీ నాలుగు రోజుల శిక్షణ శిబిరం ఇవ్వడం జరిగిందని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై.కృష్ణయ్య, సూపరింటెండింగ్ ఇంజనీర్, బి.పద్మావతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జె.ప్రజ్ఞ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, యాదగిరిగుట్ట మండలం, ఎంపీఓ సలీం, యాదగిరిగుట్ట మండలం, టీఓటీ శేఖర్, గ్రిడ్ ఏఈ గణేష్, గ్రామపంచాయతీ పంప్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*మోత్కూర్ ప్రభాతవార్త:*



సే క్రెడ్ హైస్కూల్‌లో 1998-1999 ఎస్ఎస్‌సీ బ్యాచ్ తెలుగు మిడియం పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫాదర్ జానయ్య, పూర్వపు ఫాదర్ బాలశౌరి, ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి, సుశీల, రవీందర్, అలెగ్జాండర్, వెంకటేశ్వర్లు, విద్యార్థులు మురళీకృష్ణ, శ్రీహరి, నరేష్, పద్మారెడ్డి, ఎల్లారెడ్డి, శ్వేత, అపర్ణ, మమత, సునీత తదితరులు పాల్గొన్నారు.

# నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని జిల్లా కలెక్టర్ ఫిర్యాదు

*గుండాల ప్రభాతవార్త:*



మండలంలోని గంగాపురం, నూనెగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శులు నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని గుండాల మండల కేంద్రానికి చెందిన అన్నెపర్తి బిక్షం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం ఆయన ప్రజావాణి కార్యక్రమంలో గంగాపురంలో పనిచేసే పంచాయతీ కార్యదర్శి విజయ్, నూనెగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రియాంకల నిబంధనలకు విరుద్ధంగా తప్పుడు బిల్లులు సృష్టించి గ్రామపంచాయతీ సిబ్బంది పేరిట చెక్కులు రాసి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని, సమగ్ర విచారణ జరిపిస్తే మరిన్ని అవకతవకలు వెలుగులోకి వస్తాయని జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**-ఎస్ఐ జి.సైదులు**

*గుండాల ప్రభాతవార్త:*



అమరవీరుల త్యాగాలు మరువలేనివని గుండాల మండల ఎస్ఐ జి. సైదులు అన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన పోలీస్ అవ ంర వీరుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సంఘ విద్రోహ శక్తులచే పోరాడి అసువులు బాసిన అమరవీరుల సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల త్యాగలు మరువలేనివని, విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీసులను స్మరిస్తూ అమరవీరులకు నివాళులర్పించారు. దేశ రక్షణలో కుటుంబం, ప్రాణం కంటే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. సంస్మరణ దినోత్సవం రోజున మృతి చెందిన పోలీసు కుటుంబాల సభ్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు

# డిఇవో క్యాడర్‌ను వెంటనే అమలు చేయాలి

**ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంఘం**

*మర్రిగూడ,21అక్టోబర్,ప్రభాతవార్త:*



గతంలో ఆరోగ్య మిత్రాలకు ఇచ్చిన హామీ డాటా ఎంట్రీ ఆపరేటర్ క్యాడర్‌ను తక్షనమే అమలు చేయాలని ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, ఆరోగ్యశ్రీ హెల్త్ ట్రస్ట్ నూతన ఇంచార్జ్ సిఈవో ఆర్వి కర్ణన్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందించి క్యాడర్‌ను చేంజ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య ,హైద్రాబాద్ అధ్యక్షులు రాజు పాల్గొన్నారు.

# వ్యక్తిగత ప్రతిష్ట కోసం భక్తుల మనోభావాలు దెబ్బతీయొద్దు

**.-హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పనితీరు శోచనీయం**

**-యాదాద్రి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు**

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*





వ్యక్తిగత ప్రతిష్ట కోసం యాదగిరీషుని భక్తుల మనోభావాలను దెబ్బ తీయవద్దని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు సోమవారం ఒక ప్రకటన ద్వారా హితవు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గురువారం హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తన కూతురు జన్మదినం సందర్భంగా కుటుంబసమేతంగా శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేశారని, ఈ తరుణంలో ఆలయ పరిసర ప్రాంతాలలో డ్రోన్ కెమెరా ద్వారా ఫోటోలు చిత్రీకరించుటకు అనుమతి కోరగా అనుమతించలేదని, ఆలయం లోపల కూడా ఫోటోలు తీయడానికి అనుమతి ఇవ్వలేదని, అందరూ భక్తులు ఫోటోలు తీసుకునే ప్రదేశమైన ఆలయం వెలుపల భాగంలో ఫోటోలు తీసుకోవాలని తెలియజేశామని అన్నారు. ఎమ్మెల్యే అని దర్శన ఏర్పాట్లు చేశామన్నారు. దర్శనానంతరం ఆలయం వెలుపల ఫోటోలు, వీడియోలు చిత్రీకరించి ఆ రోజు చిత్రీకరించిన వాటిని ఆదివారం సామాజిక మాధ్యమంలో రీల్స్ రూపకంగా పోస్ట్ చేశారని, ఈ విషయంపై భక్తులు అభ్యంతరాలు వ్యక్తం చేశారని అన్నారు. ఆధ్యాత్మిక వాడలో వ్యక్తిగత రీల్స్ చిత్రీకరణపై దేవస్థానంకు ఫోన్‌లు చేసి ఆగ్రహం వ్యక్త చేశారని అన్నారు. ఈ క్షేత్రానికి అనేకమంది భక్తులు శ్రీస్వామి వారిపై భక్తి శ్రద్ధలతో శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసి తమ మొక్కులు చెల్లించుకుని దర్శనానంతరం ఏళ్ల తరబడి తమకు గుర్తుగా ఉండాలనే ఉద్దేశ్యంతో గుడి బయట గోపురాల వద్ద ఇతర ప్రదేశాలలో ఫోటోల చిత్రీకరించుకోవడానికి అనుమతించడం జరిగిందని, కాని వ్యక్తి గత ప్రతిష్ట కొరకు లేదా వ్యక్తిగత కార్యక్రమాల్లో ఆలయంను ఉపయోగించుకొనుట వంటి చర్యలతో ఆలయ ప్రతిష్టకు భంగం కలుగుటయే గాక భక్తుల మనోభావాలతో వారి విశ్వాసాలకు ఆటంకం ఏర్పడునని అన్నారు. ఇటువంటి చర్యలు మునుపెన్నడూ జరలేదని, ఇకపై ఇటువంటివి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

# చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తాం

## ...ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## ..సాగులో ఉన్న భూములకే రైతు భరోసా

## ....ఎమ్మెల్యే బాలు నాయక్

చింతపల్లి,21అక్టోబర్,ప్రభాతవార్త:

రైతులు పండించిన ప్రతి ధాన్యంపు గింజను మద్దతు ధర అందించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ,ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలో నాఫెడ్ సహారంతో,అదేవిదంగా పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. అనంతరం కళ్యాణలక్ష్మి 29 చెక్కులను,సిఎం రిలీఫ్ఫండ్ 31 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రంలో అమ్మి సరైన మద్దతు ధర పొందాలన్నారు. దళారులను నమ్మి సరైన మద్దతు ధర రాక నష్టపోవద్దని రైతుల సౌకర్యార్థం ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు పిఏసిఎస్ , నాపాడ్ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో రైతులకు అందుబాటులో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందని ,గత ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా వదిలేసిన చాలా పథకాలకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత నిధులు విడుదల చేయడం రైతుల సంక్షేమంపై మా చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెట్టుబడి సాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, దీనికి అనుగుణంగా మంత్రివర్గ నివేదిక రూపొందిస్తుందన్నారు. నివేదిక అనంతరం తెలంగాణలో వచ్చే యాసంగి సీజన్నుండి రైతు భరోసా పథకం అమలు చేస్తామని, ఎకరానికి రూ.7500చొప్పున ఇస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 2లక్షల వరకు రుణాలు ఉండి నిర్ధారణ కాని రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని అన్నారు. వచ్చే సీజన్నుండి పంటల బీమా పథకం అమలు చేస్తామన్నరు. గత ప్రభుత్వ హాయంలో రైతుబంధుకింద కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వంటి సాగులో లేని భూములకు సైతం దాదాపు రూ. 25 వేల కోట్లు ఇచ్చారన్నారు. తమ ప్రభుత్వ హయాంలో సాగులో ఉన్న భూములకే రైతు భరోసా నిధులు జమ చేస్తామని, ఇందుకోసం మంత్రి వర్గ ఉప సంఘం ఏర్పాటు చేసినట్లు విధివిధానాలు అమలు కాగానే రాబోయే పంట సీజన్నుంచి రైతుల ఖాతాల్లో పంట సాయం వేస్తామని ఆర్థిక వెసులుబాటు లేకపోయిన రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. అనంతరం ఎమ్మెల్యేను మార్కెట్కమిటీ డైరెక్టర్లు, పిఏసిఎస్ చైర్మన్, డైరెక్టర్లు, పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజి ఎమ్మెల్యే ఉజ్జయిని యాదగిరిరావు, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, మార్కెట్ కమిటి చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజి ఎంపిపి భవాని పవన్కుమార్, జిల్లా అధినిధి ముచ్చర్ల యాదగిరి, పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకయ్య, మాజి జడ్పీటిసి హరినాయక్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్యగౌడ్, మాజి సర్పంచ్ జితేందర్రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్యాదవ్, గుండ్లపల్లి నర్సి రెడ్డి ,అండెకర్ అశోక్, సదానందం, గుణమోని కొండల్, రియాజ్ జాంగిర్, సిద్ధిబాబా ,సలీంపాషా, గ్రామశాఖ అధ్యక్షుడు గోవింద్ రవి, ఎలిమినేటి నరసింహ, ఉప్పు శ్రీశైలం, ఎడి శ్రీలక్ష్మి, ఏవో శ్రావణికుమారి, సిఈవో మల్లేష్, ఎమ్మార్వో రమాకాంత్శర్మ, ఎంపిడివో సుజాత, ఆర్ఐ సునీత, ఏఈవో నర్సింహ, బేసిక్ సంస్థ సంగమేశ్వర్రావు, పులువురు ప్రజాప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి

## -గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

## -సమస్యల పరిష్కారానికి హామీ

నడిగూడెం,అక్టోబర్21,ప్రభాతవార్త :

స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సోమవారం కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి తనిఖీ చేశారు. పాఠశాలలో సమస్యలను ప్రిన్సిపల్ చింతలపాటి వాణిని అడిగి తెలుసుకున్నారు. అంతర్గత సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ సమస్య ప్రహరీ గోడ నిర్మాణం ఎత్తు పెంచేందుకు నిధులు మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంచనాలను తయారు చేసి అందజేస్తే నిధులు మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. పాఠశాల సమయానికి కోదాడ



నుంచి నడిగూడెంకు బస్సు సౌకర్యం కల్పించేందుకు ఆర్టీసీ అధికారులతో మాట్లాడుతానని అన్నారు. బస్సు సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనో నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. రుచికరమైన భోజనం, విద్యార్థులకు అందించడం అభినందనీయమని అన్నారు. ప్రతీ విద్యార్థి ఆంగ్లంలో మాట్లాడాలని ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని అన్నారు. ఇంగ్లీష్ మీడియంపాఠశాలలో చదువుకుంటూ ఆంగ్ల భాషలో పట్టు సాధించకపోతే భవిష్యత్తులో ప్రయోజనం ఉండదని అన్నారు. మాతృభాషతో పాటు ఆంగ్ల భాషపై పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. నవంబర్ మొదటి వారంలో నిర్వహించే జోనల్ మీట్కు తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. జోనల్ మీట్కు కావాల్సిన రిక్వైర్మెంట్స్ ప్రిన్సిపల్ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగి పాఠశాలకు మంచిపేరు తేవాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఉపాధ్యాయులు పట్టు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వాణి, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, సుధా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకట్రెడ్డి, మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, మాజీ జడ్పీటీసీ బాణాల కవిత, పాఠశాల కమిటీ చైర్మన్ బాణాల నాగరాజు, మాజీ సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి, మల్లేష్యాదవ్, మహిళా అధ్యక్షురాలు నళినిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుండు శ్రీనివాస్, రమేష్ప్రసాద్, ఏపూరి సుధీర్, పుట్ట రమేష్, పగడాల ప్రభాకర్రెడ్డి, నీలిమాగాంధీ, భిక్షపతి, సురేందర్రెడ్డి, పందిరి వెంకట్రెడ్డి, దున్న శ్రీనివాస్, నాగిరెడ్డి లింగారెడ్డి, అంజి, నాగేశ్వరరావు, పల్లపు శ్రీను, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్య స్థాపనలో అందరి సహకారం ఉండాలి: ఎమ్మెల్యే

వేములపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

గ్రామాల సమగ్రాభివృద్ధితోనే ఇందిరమ్మ రాజ్యం స్థాపన సాధ్యమని, అందుకు అందరి సహకారంఉండాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన ప్రజాపాలన సమస్యల పరిష్కార ప్రగతిలో భాగంగా సోమవారంనియోజకవర్గంలోని వేములపల్లి మండల పరిషత్ కార్యాలయంలో అన్నిశాఖల అధికారులతో ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన, సమస్యల పరిష్కారంపై సమీక్షించారు. సమస్యల పరిష్కారంలో అధికారులు చేపట్టినచర్యలు, వాటి పురగోతి పెండింగ్ సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధితోనే నియోజకవర్గం, రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని, అందులో ప్రధాన భూమికపోషించే పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమన్నారు. ప్రస్తుత వానాకాలం సీజన్లో అయకట్టు అయకట్టేతర ప్రాంతాల్లోసాగు చేస్తున్న ధాన్యం విక్రయాలల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ధాన్యం కొనుగోళ్లు, విక్రయాల సమయంలో సంబంధిత అధికారులు అందుబాటులో ఉండి వారికి రవాణా తరలింపు తదితర అంశాల్లోసహకరించాలన్నారు. ప్రమాదాల నియంత్రణకు రోడ్లు భవనాలశాఖ అధికారులతో పాటు, సాగు నీటి రంగ సమస్యలపై ఇరిగేషన్ అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్యల పరిష్కారం కొరకు మండల కేంద్రం, మిర్యాలగూడ పట్టణం, తమ క్యాంపుకార్యాలయం వరకు ప్రజలను రాకుండా తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి అధికారులు పత్యేక శ్రద్ధతో కృషి చేయాలన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తుల స్వీకరణే కాకుండా వాటి సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అన్నిశాఖ అధికారుల సమక్షంలో కొనసాగుతుందని, ఇది మొక్కుబడి కార్యక్రమంగా కాకుండా బాధ్యతాయుతంగా అధికారులుపనిచేసేలా బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శారదాదేవి, తహశీల్దార్ సాధత్, కార్యదర్శులు శ్రావణ్కుమార్, దివ్యారెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్, ఉపాధ్యక్షులు చిరుమర్రి కృష్ణయ్య, అయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# చిన్నారిని ఆశీర్వదించిన ప్రభుత్వ విఫ్

ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరు మున్సిపల్ 6వ వార్డు బహదూర్ పేటకు చెందిన కమ్మంపల్లి శ్రీరాములు మనుమడు హరీష్ కుమారుడు బివాన్సస్ మొదటి జన్మదిన వేడుకలు సోమవారం స్థానిక గౌడ సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, సారాబుడ్ల వెంకట్ రెడ్డి, వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, అంగడి ఆంజనేయులు, కుందే సంపత్, పెరపు రాములు, రాయపురం నర్సింహులు, పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, బాలస్వామి, శేఖర్, పల్లె మహేష్, కుళ్ళ సిద్ధులు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



# మోటకొండూర్ మండల అభివృద్ధికి కృషి చేస్తా

## -ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ మండల అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆయన సోమవారం మోటకొండూర్ కేంద్రం నుండి చాడకు 2 కిలోమీటర్ల దూరం డీఎంఎఫ్టి నిధులు 2 కోట్లతో మంజూరైన బిటీ రోడ్డును కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోటకొండూర్ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. మండల కేంద్రానికి రావడానికి పరిసర ప్రాంతాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిసి ఈ రోడ్డు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో మండలంలో సమస్యలన్ని దశలవారీగా పరిష్కరించుకుందాం అని అన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఇండ్ల స్థలాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, మండల కేంద్రంలో విద్యుత్ సరఫరాలో లోవోల్టేజి సమస్యను పరిష్కరించాలని, మేడికుంట పల్లె నుండి మోటకొండూర్ మండల కేంద్రం వంరకు బీటీ నిర్మాణం చేయాలని పలువురు వినతి పత్రాలు ఎమ్మెల్యేకు అందించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శాంతిలాల్, ఎంపీడీవో ఇందిర, పంచాయతీరాజ్ డీఈ హేమంత్ కుమార్, ఏఈఈ శ్రీనివాస్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, మాజీ జడ్పిటిసి కోంతం మోహన్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి భాస్కరుని రఘునాధ రాజు తదితరులు పాల్గొన్నారు.

